# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15 Issue 11 నవంబర్ 2025

నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెను. మత్తయి 22:39




# ప్రేమ

## క్రీస్తు ప్రేమలో లోతుగా ఎదుగుదాం

# ప్రథమ పంక్తి

## ప్రేమ విస్తార పాపాల్ని కప్పుతుంది




ఒక భార్యాభర్తలు తరచుగా కీచులాడుకుంటూ ఉండేవారు. ఒకరి పట్ల ఒకరు ఎంతో విసుగుచెందిన వారు, తమ తమ అభ్యంతరాలను ఫిర్యాదులను వేరు వేరు కాగితాలపై వ్రాసి ఒకరికొకరు ఇచ్చుకొన తలంచారు. అలా వ్రాసే సమయంలో ఆ భర్త, మరలా మరలా తన భార్య ముఖంలోకి తదేకంగా, గంభీరంగా చూస్తూ ఒక్కొక్క అంశాన్నీ వ్రాయడం మొదలుపెట్టాడు. అలా చూసిన ప్రతీసారీ అతని ముఖకవళికలు మరింత గంభీరంగా మారిపోతూ ఉన్నాయి. దీన్ని గమనించిన ఆ భార్యకు కోపం, చికాకులు మరింతగా పెరిగిపోయాయి.

అలా వ్రాయడం పూర్తయ్యాక వారిద్దరూ తమ పేపర్లను ఒకరికొకరు ఇచ్చుకున్నారు. భార్య, తన భర్తలో ఉన్న దుర్గుణాలతో ఆ కాగితమంతటినీ నింపేసింది. అయితే తన భర్త చేతి నుండి ఆ పట్టికను పొందిన ఆ భార్య ఎంతో ఆశ్చర్యపోయింది. ఎందుకంటే, ఆమె అందుకున్న కాగితంలో తన భర్త తనకున్న ఫిర్యాదులను నేరుగా వ్రాయటానికి బదులుగా, అందులో ప్రేమతో నిండిన వాక్యాలను రాశాడు.

అతను ఐ లవ్ యు అంటూ ప్రారంభించాడు. నేను నీపై కోపంగా ఉన్నాను, కానీ నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నేను నీ చేత బాధించబడ్డాను, అయినా నేను నిన్ను ప్రేమిస్తున్నాను వంటి మాటలను రాశాడు. ఆ మాటలు ఎంతో సరళమైనప్పటికీ వాటి శక్తి ఎంతో గొప్పది కావడంతో, వాటిని చదువుతున్నప్పుడు ఆమె కళ్ల వెంట వస్తున్న దుఃఖాశ్రువులు ఆనందభాష్పాలుగా మారిపోయాయి.1 పేతురు 4:8 తెలియజేస్తున్న ఈ ప్రేమ – అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటే ముఖ్యముగా ఒకరి యెడల ఒకడు నిక్కటమైన ప్రేమ గలవారై యుండుడి, అనే వాక్యం నిజంగా ఎంతో అద్భుతమైనది.

మత్తయి 22:39 ఆధారంగా, మన వ్యవస్థాగత నియమావళిలో 9వది – ప్రేమ. కాలమానాలను తట్టుకుని, ప్రియ లేఖన సూత్రాలకు అనుగుణంగా, ప్రేమతో నిర్వహించబడుతూ, కొనసాగుతున్నది మన సంస్థ. యేసు చూపిన ప్రేమను – ప్రాంత, సాంస్కృతిక, వర్ణ, లింగ భాషా బేధాల హద్దులను దాటి, మన తోటి పౌరులందరికీ ఎన్నో సంవత్సరాలుగా క్రీస్తు ప్రేమను రుచి చూపుతున్నాం.

నీ తోటి సోదరుడిని ప్రేమించు అన్నదే యేసు ఇచ్చిన రెండవ అతి గొప్ప ఆజ్ఞ. ప్రేమ లేకపోతే, క్రీస్తు కొరకు ఆత్మలను గెలవాలనే భారం ఏకోశానా ఉండదు. ఈ ప్రేమను పెంపొందించడానికి, వృద్ధి చేసుకోవడానికే, వయస్సుతో ఏమాత్రం సంబంధం లేకుండా మనం మన సంస్థలోని వారిని, మన చుట్టూ ఉన్న వారిని అన్నా, అక్కా అని సంబోధిస్తూ ఉంటాం. ఈ ప్రేమను బట్టే మనం ఒకరి బాగోగులను మరొకరం అడిగి తెలుసుకుంటూ ఉంటాం, ఒకరి గూర్చి ఒకరం ప్రార్థిస్తూ ఉంటాం, సాధ్యమైనప్పుడల్లా ఒకరికొకరం సహాయం చేసుకుంటూ ఉంటాం.

రోమా 13:8-10 వచనాలు, ఒకరినొకరు ప్రేమించుకోవాలనే విధిని మనకు జ్ఞాపకం చేస్తూ ఉంటాయి. అలా చేయటం వల్లనే మనం ధర్మశాస్త్రాన్ని నెరవేర్చిన వారమవుతాం. అపోస్తులుడైన యోహాను, ప్రేమా అపోస్తులుడని తరచుగా పిలవబడుతూ ఉంటాడు. ఎందుకంటే ఆయన సహోదర ప్రేమ, దేవుని ప్రేమల ద్వారానే మనం సుసంపూర్ణులం అవుతామని బోధించాడు.

ఈ ప్రేమతత్వం కేవలం మాటలకు మాత్రమే పరిమితి అవ్వకూడదు. అది మన క్రియలలో వ్యక్తమవ్వాలి, మన అవసరాల కంటే ఇతరుల అవసరాలకు పెద్దపీట వేయాలి మరియు ఆయా పరిస్థితుల్లో ఎదుటి వ్యక్తి దృక్కోణం నుండి చూసే విధానాన్నీ అలవర్చుకోవాలి. యేసు, ఇటువంటి ప్రేమనే సిలువపై వ్యక్తపరిచాడు. ఆయన తనను మోసగించిన వారిని, తనని విసర్జించిన వారిని, తనను సిలువ వేసిన వారిని సైతం క్షమించాడు – వారికి సైతం రక్షణ భాగ్యాన్ని అనుగ్రహించాడు.

నేటి దినాల్లో సైతం క్రీస్తు ప్రేమను ప్రతిబింబించిన – శ్రీమతి గ్లాడిస్ స్టెయిన్స్, శ్రీమతి ఎరికా కిర్క్ వంటి వారిని మనం చూడగలం. వీరు తమ భర్తల్ని చంపిన వారిని సైతం బహిరంగంగా క్షమించారు. లోతైన గాయం పొందినప్పుడు సైతం క్షమించేదే నిజమైన ప్రేమ అని, వీరి జీవితాలు మనకు సాక్ష్యమిస్తున్నాయి.

మన ఇళ్ల వద్ద, మన కార్యాలయాల్లో లేక పరిచర్యలలో మనతో తారసపడే వారి పట్ల మనం షరతులు లేని, వెనుతిరిగి ఆశించని ప్రేమను ప్రదర్శించినప్పుడు – దేవుని ప్రేమగా పిలవబడే సువార్త ద్వారా ఈ భారతదేశం అతి తేలికగా స్పృశించబడుతుంది. ప్రేమ అనేక పాపాల్ని కప్పుతుంది అన్నది ఎన్నటెన్నటికీ సత్యం!

– **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకనియెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడి.

I పేతురు 4:8

ప్రేమతో ప్రార్థిస్తూ ద్వేషంతో జీవించేవారు, తమను తాము దైవారాధకులు అని ఎన్నడూ అనుకోకూడదు.

– ఎ డబ్ల్యు. టోజర్

సహోదరప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగల వారై, ఘనతవిషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి.

రోమా 12:10

తోటి వారిని ప్రేమించడమే ఈ ప్రపంచానికీ, స్వీయానికీ క్రీస్తు ప్రేమలో నేను నిలిచి ఉన్నానని తెలియ జెప్పే సాక్ష్యం.

– నికోల్ స్టెర్న్స్


## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

General Secretary
**Vijay Prasanna Isaac**

Publisher & Editor
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur, Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



## ప్రేమయే దేవుని మిషన్ యొక్క హృదయ స్పందన

"మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిని బట్టి మీరు నా శిష్యులని అందరు తెలిసికొందురనెను." యోహాను 13:35

## దైవ హృదయ నాడి

దేవుని మిషన్‌ను, ఆయన స్వభావాన్ని, ప్రేరణలను కలిపి ఒక్క మాటలో చెప్పాలంటే అది ప్రేమయే. ప్రేమ, దేవుడు చూపే క్రియ కాదు; దేవుడే ప్రేమామయుడు (1 యోహాను 4:8). సృష్టికి ముందు, త్రిత్వ సహవాసంలో ప్రేమ ప్రవహిస్తూ ఉండేది. తండ్రియైన దేవుడు కుమారుడైన దేవుణ్ని ప్రేమిస్తూ ఉండేవారు, కుమారుడైన దేవుడు తండ్రిని ప్రేమిస్తూ ఉండేవారు, పరిశుద్ధాత్మ దేవుడు వీరిని సుసంపూర్ణ ఐక్యతా బంధకంలో ఉంచేవాడు.

ఆ పరలోక ప్రేమతోనే దేవుడు మానవ జాతిని సృష్టించాడు, అదే ప్రేమతో ఈ లోకాన్ని పాపం నుండి విమోచించడానికి కుమారుడు పంపబడ్డాడు. సృష్టి మొదట నుండి విమోచన వరకు, అలాగే సిలువ మొదలుకొని దేవుడు ఇచ్చిన గొప్ప ఆజ్ఞ వరకూ ప్రతిదీ ప్రేమతోనే ప్రారంభమై, ప్రేమతోనే ముగిసింది.

"మిషన్ అంటే ప్రేమతో చేసే క్రియ.ఈ ప్రేమ, క్రీస్తు లేకుండా ప్రపంచం నశించిపోతున్నప్పుడు ఊరికే చూస్తూ కూర్చుండిపోదు" అన్నారు రెవ. డాక్టర్ సామ్యూల్ టి కమలేశన్ గారు. ఎప్పుడైతే ప్రేమ లోపిస్తుందో, అప్పుడు మిషన్ భారమవుతుంది, ఎప్పుడైతే ప్రేమ జ్వలిస్తుందో మిషన్ ఆశీర్వాదకరమవుతుంది.

## 1. ప్రేమ, మిషన్ కు మూలాధార ప్రేరణ

మిషన్, మానవ ప్రయాసతో ప్రారంభమవ్వలేదు. అది దైవిక ప్రేమావాత్సల్యతతో ప్రారంభమైంది. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను... ఆయనను అనుగ్రహించెను". యోహాను 3:16.

తండ్రి ప్రేమ, పరలోకం నుండి కుమారుణ్ని పంపింది. కుమారుని ప్రేమ, ఆయన్ను సిలువు వద్దకు నడిపించింది. పరిశుద్ధాత్ముని ప్రేమ, సంఘం ప్రపంచంలోకి వెళ్ళి- సువార్త అందించేందుకు కావాల్సిన శక్తిని అనుగ్రహిస్తుంది.

ప్రతి మిషన్ ఉద్యమానికి, దయతో కూడిన ప్రతి క్రియకు విధేయత చూపమని పిలిచే ప్రతి పిలుపుకు ప్రేరణ ప్రేమయే. సిలువ జ్వలించే అగ్ని. దాని వద్ద మన ప్రేమ రగిలించబడుతుంది.అయితే ఆ జ్వాల యొక్క రవ్వలు మన మీద పడి మనమూ రగలాలి అంటే, మనం తప్పక దానికి మరింత దగ్గరగా వెళ్లాలి" అని జాన్ స్టాట్ గారు అన్నారు. ప్రేమ లేకపోతే మిషన్ ఒక పథకం (ప్రాజెక్ట్) గా మిగిలిపోతుంది. మిషన్‌లో ప్రేమ ఉంటే అది దైవిక హృదయ భాగస్వామ్యంలో ఒదిగిపోతుంది.

అందుకే 1 కొరింథీ 13:1-3 లో పౌలు- "మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేనివాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును. కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసముగలవాడనైనను, ప్రేమలేనివాడనైతే నేను వ్యర్థుడను" అని అన్నాడు. కాబట్టి - మన వాగ్దాటి, మనం సాధించిన విజయాలు, చివరికి మన విశ్వాసం సైతం ప్రేమచేత నడిపించబడనట్లైతే అవన్నీ వ్యర్థమే.

## 2. ప్రేమ, శిష్యత్వ భాష (యోహాను 21:15-17)

పేతురు క్రీస్తును నిరాకరించి విఫలమైన తర్వాత యేసు అతడిని గలిలయ సముద్ర తీరాన కలిశాడు. అయితే ఆయన పేతురుని దండించడానికి కాక దయాకృపలతో దగ్గరకు చేర్చుకోవడానికే కలిశారు.

"యోహాను కుమారుడవైన సీమోనూ, వీరికంటె నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?" యోహాను 21:15

వీరికంటే ఎక్కువగా అన్న ఈ ప్రశ్న ఎంతో లోతైనది మరియు వ్యక్తిగతమైనది. దీని అర్థం..

- ఈ పడవలు, వలల (నీ జీవనాధారం/ వృత్తి /ఉపాధి) కంటే ఎక్కువగా?
- నీ స్నేహితులు (నీ సంబంధ బాంధవ్యాలు/ ప్రాధాన్యతలు) కంటే ఎక్కువగా?
- నీ గతం, నీ హోదా (నీ స్వకీయ ప్రతిబింబితా విగ్రహం) కంటే ఎక్కువగా?

యేసు, పేతురు హృదయంలో జ్ఞానాన్ని లేక సామర్థ్యాలను రేపటానికి పరిశోధించడం లేదు. అతనిలో ప్రేమను పుట్టించడానికి అతడి హృదయాన్ని రేపుతున్నారు. దేవుడు తన పరిచర్యని పునరుద్ధరించడానికి ముందు, తన శిష్యుల్లో ప్రేమను పునరుద్ధరించారు. అవును, ప్రభువా నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని పేతురు అన్న ప్రతిసారీ యేసు నా గొర్రెలను మేపుము, నా గొర్రెలను కాయుము, నా గొర్రెలను కాయుము, అని అంటూ వచ్చారు. ఇక్కడ యేసు ఇచ్చిన ఆజ్ఞ ఎంతో కీలకం, మొదట ప్రేమించాలి, ఆ తర్వాత సేవించాలి. ప్రేమలేని పరిచర్య మోసభరితమవుతుంది. అయితే ప్రేమతో చేసే పరిచర్య మార్పు సహితమౌతుంది.

మనం ఎంత చేశామన్నది కాదు గానీ, మనం చేసే పనుల్లో ఎంత ప్రేమతో చేసామన్నదే ముఖ్యం" అని మదర్ థెరిస్సా అన్నారు. నిజమైన శిష్యులు ప్రేమతో ప్రారంభించి, ప్రేమతోనే పరిపక్వత చెందుతారు. అందుకే పౌలు 1 కొరింథీ 13:4-7 లో ప్రేమను వర్ణిస్తూ- "ప్రేమ- సహించును, దయ చూపించును. మత్సరపడదు, డంబముగా ప్రవర

_ంపదు, ఉప్పొంగదు. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును" అని అన్నారు. ఇటువంటి ప్రేమ శిష్యులను సహిస్తుంది, ఆ ప్రేమ నాయకులను మారుస్తుంది, మిషనరీలను బలవంతం చేస్తుంది.

### 3. ప్రేమ, సహించే శక్తి

మిషన్ అతివేగంతో అతికొద్ది దూరం పరుగెత్తే స్ప్రింట్ అనే పరుగు పందెం కాదు, అది కొండలు లోయలు అనే శ్రమ, అపార్థాలు, నిరాశ – అలసటల గుండా తరచుగా వెళ్లే జీవితకాల సుదీర్ఘ మారథాన్ పరుగు పందెం. మిషన్‌ను స్థిరంగా నిలబెట్టేది వ్యూహం కాదు, ప్రేమ. "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది". 2 కొరింథీ 5:14. బలవంతము చేయుచున్నది అనే పదాన్ని గ్రీకు భాషలో "సునేకో" అని అంటారు. అంటే అన్నివైపుల నుండి ఒత్తిడికి గురి చేయటం. పరిస్థితులు కఠినమైనప్పటికీ ప్రేమ అన్ని వైపుల నుండి, అన్ని పరిస్థితులు నుండి మనల్ని బలపరుస్తుంది". ప్రేమ గురించి నిజంగా చెప్పాలంటే- అది విలువతో కూడినది, అది బాధిస్తుంది, మనల్ని తప్పక పూర్తిగా ఖాళీ చేస్తుంది". ప్రశంసలు తగ్గిపోయినా, ఫలాలు కనపడకపోయినా, విజయాలకంటే కన్నీళ్లు ఎక్కువైనా, ఈ ప్రేమ భరిస్తుంది. ఎన్నటికీ విఫలమవ్వని ఆయన ప్రేమలో వేళ్లానుకుని ఉన్నప్పుడు అది అన్నిటినీ సహిస్తుంది (1 కొరింథీ 13:8). ఎప్పుడైతే ఈ ప్రపంచం క్షమ, త్యాగం, ఓరిమిలు గల ప్రేమను చూస్తుందో అప్పుడు అది యేసుక్రీస్తును సైతం చూస్తుంది.

### 4. ప్రేమ: మిషన్ లక్ష్యం

గొప్ప పని, తన ఆత్మను గొప్ప ఆజ్ఞలోనే కనుగొంటుంది. "నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెను". మత్తయి 22:37-39. మిషన్ అంటే కేవలం సమాచారాన్ని అందజేయటం కాదు, అది ప్రేమ ద్వారా జరిగే రూపాంతరతను పంచడం. ఎప్పుడైతే క్రీస్తులోని ప్రేమను ప్రచురిస్తామో, అప్పుడే సువార్త విశ్వసనీయతను సంతరించుకుంటుంది. మనం ఈ లోకంలోనికి క్రీస్తు వలే సేవ చేయడానికే కానీ శాసించడానికి కాదు; ప్రేమించడానికే కానీ దండించడానికి పంపబడలేదు. - జాన్ స్టాట్. అన్ని పరిచర్యల అంతం, ప్రతి మిషన్ నెరవేర్పు, సమస్త మానవాళీ వెనుతిరిగి దైవిక ప్రేమను అంగీకరించినప్పుడే సాధ్యపడుతుంది. అప్పుడే విశ్వాసం ఒక రోజున చూస్తుంది, నిరీక్షణ నెరవేరుతుంది. అయితే పౌలు అన్నట్లు ప్రేమ ఎన్నడు విఫలమవ్వదు. 1 కొరింథీ 13:8

### 5. ప్రేమ: పునర్నవీకరణకు పిలుపు

నీవు వీరి కంటే నన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నావా? అని పునరుత్థానుడైన క్రీస్తు అడిగారు. అది ఇంకా మన హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంది. ఈ ప్రశ్న ప్రతి విశ్వాసికీ, ప్రతి నాయకునికీ, ప్రతి మిషనరికీ వేయబడింది. నీ విజయాల కంటే, నీ సౌఖ్యాలకంటే, నీవు పొందతలచిన ప్రశంసల కంటే లేక నీ స్థాయి కంటే దేవుడ్ని ఎక్కువగా ప్రేమిస్తున్నావా? ఆయన పంపించిన చోటుకి వెళ్లడానికి తగిన ప్రేమ, ఆయన అడిగింది ఇచ్చేటంతటి ప్రేమ, గుర్తింపుకై ప్రయాసపడని ప్రేమా సేవ నీవు చేస్తున్నావా?

"ప్రేమ ప్రేరేపించినప్పుడు, ఏ త్యాగమూ బహు ఘనంగా అనిపించదు. ఎప్పుడైతే ప్రేమ ఉండదో అప్పుడు అతి చిన్న కార్యాలు సైతం బహు భారమైపోతాయి" అని డాక్టర్ కమలేశన్ గారు తరచుగా అంటుండేవారు. సరళత, నిబద్ధతలతో కూడిన మొదటి ప్రేమను చూపడానికే మనం పిలవడం. మగ్దలేని మరియ ప్రేమ వాక్య ధ్యానంలో కనబడిన ప్రేమ, పేతురు హృదయంలో పునఃప్రేరేపించబడిన ప్రేమను మనం కలిగి ఉండాలి. ప్రకటన 2:14- "నీవు నీ మొదటి ప్రేమను విడనాడావు" అని తెలుపుతూ దాన్నే మన నుండి ఆకాంక్షిస్తుంది.

హృదయ లక్ష్య సవాలు

ఒక క్షణం ఆగి ఆయన ప్రేమను ఆనందాశ్చర్యాలతో చూద్దాం

ఆయన ప్రేమ అద్భుతమైంది, అది నిరంతరం నిలిచి ఉండేది. అది కాలమాన పరిస్థితులకు ఎన్నడూ తలవంచదు. ఆయన ప్రేమాలోతులకు అంతం ఉండదు. అది మన హృదయ అత్యంత లోతైన చీకటి ప్రాంతాలకు కూడా చేరుకోగలదు, తద్వారా మనం పరలోక కృపను అందుకునేలా చేయగలదు. ఆయన ప్రేమ, కృపా క్షమాపణలు గలది, అందువలన అది మనం విఫలమైనప్పుడు కూడా మనల్ని లేవనెత్తుతుంది, పడిపోయినప్పుడు తిరిగి పునరుద్ధరిస్తుంది. ఆయన ప్రేమ పవిత్రమైనది, కొలవజాలనిది, పరిశుద్ధ స్వభావం గలది మరియు గ్రహింపశక్యము కానిది. ఆ ప్రేమ మన ఆరాధనలను వేరొకరికి అందజేస్తే ఈర్ష్యపడేది, అయినప్పటికీ మన బలహీనతలను బట్టి ఓర్పు చూపిస్తుంది. ఆయన ప్రేమ నిరంతరం నిలిచి ఉండేది మరియు ఆశ్చర్యానందాలను చవి చూపించేది, జీవిత తుఫానులో ఎన్నడూ విఫలం కానివ్వనిది. ఆయన ప్రేమ విమోచించేటంత శక్తి గలది ఇచ్చేటంత త్యాగభరితమైనది, ప్రతి వాగ్దానానికి కట్టుబడే సత్యసంధత గలది. ఆయన ప్రేమ షరతులు లేనిది, విలువైనది, అద్భుతమైనది మరియు అది ఉత్తేజపరుస్తూ చైతన్యాన్ని కలిగిస్తుంది. తన ప్రజల మనోభావేశాలకు తగ్గట్లుగా సజీవమైనది. అవును, ఆయన ప్రేమ వర్ణింపశక్యం కానిది, మిక్కిలి గూఢమైనది మరియు మన విశ్వాసం యొక్క నిజరూప సౌందర్యమానమైనది.

ఈ ప్రేమ మనల్ని పిల్చేది, మనల్ని మార్చేది. ఈ భూమ్యాకాశపు ప్రతి మారుమూలలకు తన సువార్త వెలుగును తీసుకువెళ్ళమని బలవంతం చేసేది.1 కొరింథీ 13:13లో పౌలు –"కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే" అని తెలియజేస్తాడు. కాబట్టి ఈ ప్రేమతో మనం ఉన్నత లక్ష్యాలను, లోతైన మిషన్ ప్రేరణనూ కలిగి జీవిద్దాం.

### 6. చిన్నారులను స్వాగతించే ప్రేమ

ఈ నెలలో బాలల దినోత్సవం జరుపుకునే తరుణం కాబట్టి సహజంగానే మన కన్నులు "చిన్నపిల్లలను నా యొద్దకు రానియ్యుడి, దేవుని రాజ్యం ఇలాంటి వారిదే" (మార్కు 10:14) అనే మృదు మధుర వాక్యం వైపుకు తిరుగుతాయి. సహజంగా ఈ సమాజం చిన్నవారిని ఏమాత్రం పట్టించుకోదు. వారిని ఎత్తుకోవటం ద్వారా యేసు వారిని సైతం తన పరిచర్యా పరుగు పరిధిలోకి తీసుకువచ్చాడు. ఆయన వారిని ఆశీర్వదించాడు, వారిని అక్కున చేర్చుకున్నాడు. నిజ విశ్వాసానికి వారు మాదిరి అని ప్రకటించాడు. ప్రతి బిడ్డా దేవుని ప్రేమా సృష్టికి ప్రతిరూపంగానూ, ఆయన మన చేతుల్లో పెట్టిన నమ్మకానికి

ప్రతిబింబంగాను ఉంటుంది. చిన్న పిల్లల్ని ప్రేమించడమంటే, భవిష్యత్ దైవ రాజ్యాన్ని ప్రేమించడమే. అంటే ఏ సంఘమైతే తన సంఘంలోని చిన్న బిడ్డలను ప్రేమించదో ఆ సంఘం తన భవిష్యత్తును ఏ మాత్రం చూడలేదు అని అర్థం. బాలల దినోత్సవం నాడు చిన్న పిల్లలలో ప్రేమ -సత్యాలు క్రీస్తు సంతోషాలు ప్రోది చేయాలన్నదే మన పిలుపు. మన ఇళ్లలో, సంఘాలలో, మిషన్ ఫీల్డ్‌లలో చిన్నారులు దేవుని ప్రేమను ఆకలింపు చేసుకుంటూ ఉంటారు కాబట్టి లోతైన, షరతులు లేని క్రీస్తు ప్రేమను వీరికి పరిచయం చేద్దాం. ద్వేషం, స్వలాభాపేక్ష కుట్రలతో తునాతునకలైన ఈ ప్రపంచానికి మనం బోధించ గల క్షమా సందేశం ఎన్నటికీ ఈ గొప్ప ప్రేమయే. ప్రేమయే మన గుర్తింపు, ప్రేమయే మన పిలుపు, ప్రేమయే మన సాక్ష్యం, ప్రేమయే మన మిషన్.

యేసుని సిలువ కు పంపిన ఆ మొదటి ప్రేమ, పేతురును సముద్రతీరంలో పునరుద్ధరించిన ఆ ప్రేమ, బోధించడానికి పౌల ును ప్రేరేపించిన ఆ ప్రేమ, ఈ భూమి మారుమూలలకు సువార్తను అందించడానికి అనేక తరాల మిషనరీలను ప్రేరేపించిన ఈ ప్రేమను, పరిశుద్ధాత్ముడు మనలో పునర్నవీకరించును గాక. “మీరు చేయు కార్యములన్నియు ప్రేమతో చేయుడి.” 1 కొరింథీ 16:14

అక్టోబర్ 4వ తారీఖున ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి మిషనరీ, దైవరాజ్య విస్తరణకై అవిశ్రాంతంగా పరిచర్య చేసిన రెవ ప్రశాంత్ కుమార్ కాకి గారి పదవీ విరమణ ప్రార్థనా కూడికను ఎంతో సంతోషంగా జరుపుకున్నాం. వీరు, దశాబ్దల పాటు దీక్షతో, త్యాగాలతో పరిచర్య చేసి స్థిరమైన విశ్వాసంతో దేవుని కృప విశ్వసనీయతలకు సాక్ష్యంగా నిలిచారు. ఫలభరిత విశ్రాంతి కాలాన్ని ఆశ్వాదించనున్న తరుణంలో సైతం, ఆయన మరింతగా దైవ పరిచర్యకు సాక్షీభూతంగా కొనసాగుటకై వీరి నిమిత్తం మీ ప్రార్థనలను కోరుతున్నాము.

అక్టోబర్ 5వ తారీఖున చెన్నైలోని కీల్కట్టాలైలో నాయక కుటుంబాల ఆత్మీయ కూడిక నిర్వహించబడింది. ఈ కూడికలో ఆయా నాయకుల కుటుంబాల మధ్య ఉన్న సంబంధ బాంధవ్యాలు బలోపేతమయ్యాయి. ఒకరి బాధలు, భారాలు ఒకరు పంచుకుంటూ దేవుని అద్భుతకార్యాలు, ఆయన మంచితనాన్ని బట్టి సంతోష ఆనందాలతో కూడిన కృతజ్ఞతామయ సమయంగా అది నిలిచిపోయింది. ఈ తరుణంలో చేసిన ప్రార్థనలు, వాక్యధ్యానాలు, ఒకరిని బట్టి ఒకరు, ఒకరి కోసం ఒకరు చేసుకున్న ప్రోత్సాహక మాటలు, నాయకులకు వెన్ను దున్నుగా నిలిచిన కుటుంబాలు సైతం మిషన్‌లో భాగస్వాములే అన్న విషయాన్ని అందరికీ తెలియజేశాయి. ఈ ఆత్మీయ కూడికలో జె.ఎస్. శాంతరాజు గారు ముగ్గురు మిషనరీలను దైవ పరిచర్యకై ప్రతిష్టించడం జరిగింది.

దేవుని మహా కృప చేత, బుధలాడలో పంజాబ్ పరిచర్యా స్వర్ణోత్సవ సంబరం గొప్ప సంతోషానందాలు మరియు దైవస్తుతి ఆరాధన మధ్య నిర్వహించబడింది. ఈ కూడికలో దేవుని ఆరాధించడానికి 1500 మందికి పైగా విశ్వాసులు కూడి వచ్చారు. ఈ కార్యక్రమానికి చండీఘర్ డయోసిస్ బిషప్ గారు, స్థానిక ఎమ్మెల్యే గారు మరి యు మైనార్టీ కమిషన్ ప్రధాన కార్యదర్శి గారు హాజరవ్వటం ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చింది. రానున్న సంవత్సరాలలో మరింత గొప్ప దర్శనంతో ముందుకు కొనసాగుతూ, ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ, సంఘాలూ మిషనరీలూ కలసి మరింత మెరుగైన పంటను కోయాలని సవాళ్లు పొందాం. చెన్నై కోయంబత్తూర్ నుండి అనేకమంది నాయకులు, సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

అక్టోబర్ 14 వ తారీఖున కొంతమంది మిషనరీల సహవాసంలో గడిపి వారి ప్రార్థనలలో పాల్గొనే అవకాశం నాకు లభించింది. వారి అనుభవాలు, ఎదురవుతున్న అనేక సవాళ్ల మధ్య వారు చూపిస్తున్న దృఢ విశ్వాస ధైర్యాన్ని బట్టి దేవుని ఎంతగానో స్తుతించాను. వారి స్థిరమైన విశ్వాసం, సడలని ధైర్యం, క్రీస్తుపై ఉన్న నిరీక్షణలు నన్ను ఎంతగానో ప్రోత్సహించాయి మరియు ఆ సమయాలు నాకు ఎంతో ఆశీర్వాదకరమయ్యాయి. దేవుడు అత్యంత క్లిష్టమైన ప్రదేశాల్లో సైతం తన క్రియలను ఎంతో శక్తివంతంగా, నిశ్శబ్దంగా కొనసాగిస్తూ ఉంటారనే విషయాలు నాకు ఇక్కడ తెలియ వచ్చాయి.

మన దేశంలోని మన అనేక మిషను ఫీల్డ్‌లు గట్టి అవరోధాల ను ఎదుర్కొంటున్న నేపథ్యంలో- దేవుడు మన బృంద సభ్యులకు ధైర్యాన్ని, జ్ఞానాన్ని అనుగ్రహిస్తూ, తన విశ్వాస్యతను వారికి చూపుతూ, వారందరూ మంచి స్థిరమైన సాక్ష్య జీవితాలు కలిగి జీవించుటకు మీరందరూ ప్రార్థించగలరు. స్థిర విశ్వాసంతో భయం లేని ప్రేమను, ఫలభరిత సేవా కార్యక్రమాలను నిర్వహించునట్లు ప్రార్థించగలరు. మీ ప్రార్థనలు వారికి ఎంతో బలాన్ని చేకూరుస్తాయి. అవి, అలసిన వారి హృదయాలకు ప్రేరణ కలిగిస్తాయి, వారి విశ్వాసాన్ని దృఢపరుస్తాయి. తద్వారా నిస్సారమైన ప్రదేశాలలో దేవుని మిషన్ ముందుకు కొనసాగుతుంది. మనమందరం క్రీస్తు ప్రేమలో, ప్రార్థనలో ఐక్యంగా ఉంటూ, మన భారతదేశమంతా ఆయన మహిమను తెలుసుకోగలిగిన జ్ఞానంతో నింపబడేంతవరకు వీరందరి కోసం ప్రార్థిద్దాం.

రానున్న రోజుల్లో నిర్వహించబడబోతున్న మేనేజ్‌మెంట్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ కూడికల కొరకు దయతో ప్రార్థించగలరు. అలాగే, ఆయా కార్యక్రమాల్లో మన భారతదేశంలో మన పరిచర్యను మరింతగా బలపరిచి దాన్ని ముందుకు తీసుకువెళ్లగలిగే అనేక కీలక నిర్ణయాలు తీసుకోబోతుండగా ఆయా కార్యక్రమాలలో దేవుని నడిపింపు, ఐక్యత, దైవిక జ్ఞానాలను దేవుడు అనుగ్రహించునట్లు ప్రార్థించగలరు.

సవాళ్లతో నిండిన నేటి తరుణంలో, మనమందరం సిలువ వద్ద దేవుడు బయలుపరిచిన ప్రేమ, విమోచనల వద్దకు తిరిగి వద్దాం. మన మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రేమయై ఉండునట్లు, మన సేవ యొక్క బలం - మన విజయం యొక్క కొలతలు ప్రేమయై ఉండునట్లు చూసుకుందాం. ఎందుకంటే, ఎప్పుడైతే మిషన్‌ను ప్రేమ నడిపిస్తుందో అప్పుడే దైవరాజ్యం విస్తరిస్తుంది.

“మీరు చేయు కార్యములన్నియు ప్రేమతో చేయుడి.” 1 కొరింథీ 16:14

ప్రభు పరిచర్యలో



**రెవ. విజయ్ ప్రసన్న ఐజక్**

# మిషన్ ను నడిపించే ప్రేమ

ప్రేమించకుండా ఇవ్వవచ్చు కానీ, ప్రేమిస్తూ ఇవ్వకుండా ఉండలేం
– **ఎమి కార్మైకెల్**
దేవునికి కేవలం ఒక్క కుమారుడే ఉన్నాడు, ఆయన అతడిని మిషనరీని చేశాడు – **డేవిడ్ లివింగ్‌స్టన్**
సమస్త మానవాళిపై కుమ్మరించబడిన దైవిక ప్రేమా లోతుల్ని ఈ శక్తివంతమైన మాటలు ప్రతిబింబిస్తున్నాయి – ఆ ప్రేమే మనల్ని మిషన్ వైపుకు నడిపిస్తుంది.
గొప్ప ఆజ్ఞ
యేసు, సమస్త ధర్మశాస్త్రాన్ని, ప్రవక్తల మాటలన్నిటినీ కలిపి రెండు ఆజ్ఞల సంగ్రహంగా తెలియజేశారు. మొదటిది– "నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను." రెండవది– "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెను". మత్తయి 22:37-39.

## LOVE ( ప్రేమ) సంక్షిప్త పద వివరణ

L- LISTEN - దేవుని మాటలను వినాలి, అలాగే ఇతరుల మాటలను దయతో గ్రహించాలి.
O-Obey - మన జీవిత చక్రంలోని ప్రతీ అంశంలోనూ దేవుడికి విధేయత చూపాలి.
V-Value people - మన చుట్టూ ఉన్న వారందరినీ దేవుని ప్రతిరూపాలుగా ఎంచి, వారికి విలువనివ్వాలి
E-Engage - దయ, నీతి న్యాయాల విషయాలలో క్రియారూపకంగా కట్టుబడి ఉండాలి

**ఆ గొప్ప ఆజ్ఞను గ్రహిందాం:** మత్తయి 22:37 లో యేసు, "నీ పూర్ణ హృదయంతో నీ పూర్ణాత్మతో నీ పూర్ణ మనస్సుతో నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" అని చెప్పారు. ఆయన మార్కు12:30లో వీటికి మీ పూర్ణ శక్తితో అని కూడా జతపరిచారు. ఈ రెండు వాక్యభాగాలూ ద్వితీ 6:4-5 లో (ఇశ్రాయేలూ వినుము) నుండి తీసుకోబడిన వచనాలు. యూదులు ఎంతో భక్తి శ్రద్ధలతో చేసే "షేమా" అనే అనుదిన ప్రార్థనకు పునాది కూడా ఈ వచనాలే. హృదయం, ఆత్మ, మనస్సు, శక్తి అనే ఈ వివిధ పదాల వినియోగం ఇక్కడ మనకు కనపడినప్పటికీ, అవి మానవ సామర్థ్యాల విభజన కోసం చెప్పబడినవి కాదు గానీ, మనం దేవుడ్ని పరిపూర్ణంగా ప్రేమించాలనే విషయాన్ని నొక్కి వక్కాణించటం కోసమే తెల ఎపబడ్డాయి, మన శరీరంలోని ప్రతీ భాగంతో ఆయన్ని ప్రేమించాలి అని చెప్పడం కోసమే ఈ పదాలన్నీ వాడబడ్డాయి.

**దేవుడ్ని ప్రేమించడం:** మన పూర్ణ హృదయంతో ఆరాధించాలని ఇవ్వబడిన గొప్ప, మొట్టమొదటి ఆజ్ఞ ఇది. అన్ని విషయాల కంటే దేవునికే ప్రాముఖ్యతను ఇస్తూ, ఆయన పట్ల ప్రేమను వ్యక్తపరుస్తూ, ఆరాధన, విధేయత, విశ్వసనీయ సేవలతో ప్రేమను వ్యక్తపరచమని తెలియజేయడమే ఈ ఆజ్ఞ యొక్క ముఖ్య ఉద్దేశం. "నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" -ద్వితీ 6:5; రోమా 13:10. యేసు వినియోగించిన "పూర్ణ" అనే ఈ పదం దేవుని ప్రేమించాల నే నిబద్ధత, అసంపూర్ణం లేక పాక్షికంగా ఉండరాదు అని నొక్కి వక్కాణిస్తుంది.

- **హృదయం:** మన భావోద్వేగాల సింహాసనం – దానితో, మనం మన పరిపూర్ణ హృదయాభిలాషతో దేవుని ప్రేమించాలి.
- **ఆత్మ:** మన అంతరంగం– మన అంతరంగంలోని ప్రతి మూల మూలతోనూ మరియు శరీరమంతటితోను బహిరంగంగా దేవుని ప్రేమించాలి.
- **మనస్సు:** మన మేధస్సు– వివేకంతోనూ ఉద్దేశ్యపూర్వకంగానూ దేవుని ప్రేమించాలి.
- **శక్తి:** మన భౌతిక బలం – మనం ఎంతో చురుకుగానూ అవిశ్రాంతికరంగానూ దేవుని ప్రేమించాలి.

మనం పూర్ణ హృదయంతో, అవిభాజ్య భక్తి కలిగి ఉండాలన్నదే ఈ వచనాల పిలుపు. విగ్రహాలు, స్వయం, ఈ లోక ఆకర్షణలు ఏవీ మనదైవారాధనకు అడ్డు రాకూడదు. మన జీవితంలో మనం చేసే, మనం జరిగించే ప్రతీ క్రియకూ దేవుని ప్రేమయే అత్యుత్తమ పునాదిగా ఉండాలి.

### పొరుగు వాడిని ప్రేమించుట

యేసు, ప్రజల కొరకైన ప్రేమను దేవుని కొరకైన ప్రేమతో జతపరుస్తున్నారు.
"నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెను (లేవీ 19:18. యేసు చెప్పిన ఈ ప్రేమ– స్వలాభేక్షతో కూడినది కాక, మనము ఎలా ప్రేమించబడాలని కోరుకుంటామో మన పొరుగువారిని అలాగే ప్రేమించమని చెప్పే, సువర్ణ అక్షరాలతో లిఖించబడిన ఆజ్ఞ. మనం దేవుని పట్ల చూపించే ప్రేమ – సహజంగానే మన కుటుంబ సభ్యులందరి పట్ల, స్నేహితులు, అగంతకులు, శత్రువులు, అణగారి న వారి వైపుకు సైతం పొంగి ప్రవహిస్తుంది. ఆ ప్రేమ, దేవుని హృదయాన్ని ప్రతిబింబిస్తూ దయ, గౌరవం, నిజాయితీ, భద్రతలతో కూడిన క్రియలతో సమాజాలను మారుస్తుంది.

### రెండు ఆజ్ఞలకు మధ్యనున్న బంధం

యేసు, కావాలనే దేవుని పట్ల చూపవలసిన ప్రేమను పొరుగు వాని పట్ల చూపవలసిన ప్రేమనూ జత చేసి తెలియజేశారు. దేవుని పట్ల చూపవలసిన ప్రేమ– దయ, సేవ, నీతి న్యాయాల ద్వారా ప్రదర్శించబడుతుంది. నిజమైన శిష్యరికంలో– సాధన, క్షమ, విధేయత, క్రియల ద్వారా పొరుగువాని పట్ల ప్రేమ చూపించవచ్చు. నైతిక, విలువైన నిర్ణయాలు తీసుకోవడానికి నీతి న్యాయాలతో జీవించడానికి, పరలోక సత్యాలను భూమిపై చూపించడానికి ఈ ప్రేమయే పునాదిగా నిలుస్తుంది.

### ప్రేమతో జీవించి చూపుదాం

**1. పరిచర్యలో:** క్రీస్తు కొరకు మన హృదయాల్లో ఉన్న ప్రేమ పొంగి పొర్లినప్పుడు, మనం మన స్వీయాన్ని నిరాకరిస్తూ ఇతరులకు సేవ చేస్తాం. చరిత్రలో ఇటువంటి అనేక శక్తివంతమైన ఉదాహరణల ను మనం చూడగలం.

- మదర్ థెరిస్సా- కలకత్తా నగర వీధులలో నిర్లక్ష్యంగా విడిచి వేయబడిన వారికీ, కడుబీద వారికీ సేవ చేశారు.
- మేరీ రీడ్ - భారతదేశానికి వచ్చిన ఈ అమెరికా మిషనరీ తన జీవితమంతటినీ కుష్టు వ్యాధిగ్రస్తుల సేవకు అంకితం చేశారు. చివరకు 1891లో ఆమెకు కూడా కుష్టు వ్యాధి సోకింది.
- మొలకై కు చెందిన సెయింట్ డామియన్- బెల్జియన్ దైవ సేవకుడైన ఈయన హవాయిలో ఉన్న కుష్టు వ్యాధిగ్రస్తులకు విశేష సేవ చేశారు, చివరికి ఆ వ్యాధితోనే చనిపోయారు
- మన ఎఫ్ఎంపిబి మిషనరీలు సైతం, ఈ వంశపారంపర్య ప్రేమా క్రియలను కొనసాగిస్తూ, అవే సంకల్పాలను పుణికిపుచ్చుకుని త్యాగభరిత సేవను కొనసాగిస్తున్నారు.

### వారి ప్రేమ వారిని మిషన్ చెంతకు నడిపించింది

**2. క్షమించడంలో:** దేవుని ప్రేమించడం, మనల్ని ఇతరులు చెంతకు చేర్చగలిగితే- క్షమాప్రేమ వారిని సంపూర్ణంగా స్వీకరించేలా చేస్తుంది. "ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి." ఎఫెసీ 4:32.( 1 యోహాను 4: 20-21, మత్తయి 6:14-15 లను కూడా చూడండి).

**3. విధేయతలో:** నిజమైన ప్రేమ విధేయత ద్వారా బయలుపరచ బడుతుందని యేసు బోధించారు. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు." యోహాను 14:15. "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట". 1 యోహాను 5:3. విధేయత అంటే ఆజ్ఞలని కేవలం పాటించడం కాదు, దైవిక స్వభావాన్ని ప్రతిబింబించడం. ఎప్పుడైతే మనం ప్రేమిస్తూ, విధేయత కలిగి జీవిస్తామో అప్పుడు మనం పరలోకాన్ని ఈ భూమిపై ప్రతిబింబింప చేస్తాం.

**సారాంశం:** మన విశ్వాస హృదయ స్పందన ప్రేమ - మిషన్‌ను నడిపించే చోదకశక్తి ప్రేమ.

ఈ ప్రేమ సంపూర్ణంగా దేవుని ప్రేమించడంతో ప్రారంభమై, స్వలాభాపేక్ష లేకుండా ఇతరులను ప్రేమించేటంతగా పొంగిపొర్లి ప్రవహిస్తూ ఉంటుంది.

అటువంటి ప్రేమే హృదయాలను మార్చి వేస్తుంది. తునాతనకులైన సమాజాలను కడుతుంది. క్రీస్తేసు యొక్క దైవిక మిషన్ ఉద్దేశాల ను మన ద్వారా నెరవేరుస్తుంది.

### మన ప్రార్థన

"దేవా, నీ ప్రేమతో నన్ను నింపు, తద్వారా నిన్ను నా పూర్ణ హృదయంతో పూర్ణ ఆత్మతో పూర్ణ మనసుతో పూర్ణ శక్తితో ప్రేమించగలుగుటకు తద్వారా నా పొరుగు వారిని నన్ను వలె నేను ప్రేమించగలుగుటకు సహాయం చెయ్యి. నీ ప్రేమ ద్వారా నన్ను మిషన్ వైపుకు నడుపు".

**- రెవ. ఎం.పి తిమ్మేష్,**
దక్షిణ జోన్ కార్యదర్శి

**డాక్టర్ పాల్ దినకరన్ గారు మరియు వారి కుమారుడు బ్రదర్ శామ్యూల్ పాల్ దినకరన్ గార్లు 2025 సెప్టెంబర్ 21వ తారీఖున చెన్నైలో నిర్వహించబడిన మన మిషనరీల ఆత్మీయ సదస్సుకు హాజరయ్యారు. వారు అందించి శక్తివంతమైన దైవ వర్తమానాలు మన మిషనరీలకు ప్రోత్సాహం, ప్రేరణలను అందించారు.**



# కోశాధికారి నివేదిక

"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! కీర్తనలు 133:1

క్రీస్తులో ప్రియులారా,

మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు వారి ప్రశస్త నామములో మీ అందరికీ శుభాలు తెలియజేస్తున్నాను.

2025 మార్చి 31 వరకు ఆడిట్ చేయబడిన ఆర్థిక జమా ఖర్చుల నివేదికను మీతో పంచుకుంటున్నాను. తన ఘన విశ్వాస్యతలో మన పరిచర్యకు అనుగ్రహించిన వనరుల నిర్వహణ, నిర్ధారణ మరియు భవిష్యత్తు అవసరాలకై ప్రార్థనాపూర్వకంగా ప్రణాళీకరించే కృపను అనుగ్రహించిన దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాను.

సంస్థగా మనం నిర్వహించే కార్యక్రమాలన్నిటిలో ఆయన సన్నిధి, నడిపింపులను కోరుతూ ముందుకు కొనసాగుదుము గాక. ఆయనే కార్యములను ప్రారంభించువాడు, వాటిని సఫలపరచువాడు. కాబట్టి ఎల్లప్పుడూ ఆయనపైనే మన నమ్మిక, విశ్వాసాలను ఉంచి ముందుకు పయనిద్దాం. దేవుని చిత్తాన్ని నెరవేర్చేందుకు ముందుకు పయనిస్తున్న మనం, మనం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ దైవిక జ్ఞానాన్ని కోరుతూ, క్రీస్తు ప్రేమను ప్రతిబింబిస్తూ, ఐక్యతా నిబద్ధతలతో పరిచర్య చేద్దాం. మీ అందరి మనఃపూర్వక, ఎడతెగని ప్రార్థనలను బట్టి దేవుని స్తుతిస్తున్నాను.

**2024-25 సంవత్సర ఆర్థిక నివేదికలు**

2025 మార్చి 31 వరకు ఆడిట్ చేయబడిన స్నేహితుల సావార్తిక ప్రార్థన దళం వార్షిక ఆర్థిక నివేదికలను మీ అందరితో పంచుకునే ఈ తరుణంలో నా హృదయం కృతజ్ఞతతో నిండిపోతూ ఉంది. ఈ ఆర్థిక సంవత్సర నివేదికను సరికొత్త రూపంలో సిద్ధం చేయడం జరిగింది. అలా సిద్ధం చేయడానికి ఎంతో కృషి చేసిన -మన ఆడిటర్ శ్రీ జాన్ రవీంద్రన్ గారికి మరియు వారి బృంద సభ్యులకు, ఎఫ్ఎంసీ వారికి, కార్యనిర్వాహక కమిటీ వారికి మరియు మన అకౌంట్ బృందం వారికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మన సర్వసభ్య సమావేశ సభ్యులు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులచే ఆడిట్ (జమ- ఖర్చుల నిజ నిర్ధారణా తనిఖీ) చేయబడిన ఆర్థిక నివేదికలను మీకు అందజేస్తున్నాం. 2025 మార్చి 31 వరకు ఆడిట్ చేసిన ఆర్థిక నివేదికల క్లుప్త వివరణ కింద ఇవ్వబడింది:

| Nature of Income | FY 2024-25 (crores) | FY 2023-24 (crores) |
|---|---|---|
| Foreign Currency Receipts* | 2.80 | 3.66 |
| Interest & other income | 2.78 | 2.42 |
| Domestic Receipts* | 77.82 | 74.63 |
| **Total Receipts** | **83.41** | **80.71** |

- Includes Fund Receipts

| | | |
|---|---|---|
| Expenditure during the year | 87.35 | 82.09 |
| Excess of Income Over Expenditure | (3.94) | (1.38) |

| Nature of Income | FY 2024-25 | FY 2023-24 | Change |
|---|---|---|---|
| Total Income | 83.41 Cr | 80.71 Cr | ↑ 3.3% |
| Total Expenses | 87.35 Cr | 82.09 Cr | ↑ 6.4% |
| Surplus/(Deficit) | **(3.94 Cr)** | **(1.38 Cr)** | (Expenses > Income) |
| Total Funds | 88.12 Cr | 91.53 Cr | ↓ 3.7% |
| Total Assets | 91.24 Cr | 95.76 Cr | ↓ 4.7% |
| FCRA Receipts | 2.80 Cr | 3.66 Cr | ↓ 23.5% |

దేవుడు మనకు అనుగ్రహించిన మిషన్‌ను ముందుకు తీసుకెళ్లే క్రమంలో మన గృహనిర్వహకత్వాన్ని, జవాబుదారీతనాన్ని, పారదర్శకతను ఈ ఆర్థిక నివేదికలు ప్రతిబింబిస్తున్నాయి. పరిచర్యలో మనం ముందుకు వెళుతూ ఉండగా మీ అందరి సూచనలు, సలహాలు మరియు సమ్మతులను ఆశిస్తున్నాం.

చట్టాలలో మార్పులు

ఆదాయ పన్ను చట్టాలు, డబ్బు లావాదేవీలపై అనేక ఆంక్షలు విధిస్తూ ఉన్నాయి. కొన్ని బ్యాంకులు సైతం నగదు జమల పై ఈ ఆంక్షలు అమలు చేస్తుండడంతో  అనేక సవాళ్లు ఉత్పన్నమవుతున్నాయి. కాబట్టి, ప్రార్థనా బృంద నాయకులు విశ్వాసుల నుండి చందాలు స్వీకరించేటప్పుడు దయతో మన మొబైల్ యాప్ లను వినియోగించగలరు.

**ముగింపు**

మన ఎఫ్ఎంపిబి పరిచర్య కొరకు ఎడతెగని ప్రార్థనలు త్యాగపూరిత సహాయ సహకారాలు స్థిర భాగస్వామ్యాలను అందిస్తున్న మీ అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మనందరం కలిసి ఆయన మహిమార్థం పరిచర్య చేస్తూ ఉండగా, దేవుడు మనలను తన ఆశీర్వాద ఐశ్వర్యాలతో ముందుకు నడిపించును గాక.

మా ముందున్న సవాళ్లలో దేవుడు మమ్ములను తన కృపలో నడిపించినట్లు మమ్మల్ని మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోవాలని ప్రతి ఒక్కరికీ సవినయంగా మనవి చేస్తున్నాం. ఆయన నామం నిమిత్తం గొప్ప కార్యాలను చేయడానికి కృషి చేస్తున్న మీకు, మీ కుటుంబ సభ్యులకు దేవుడు తన మెండైన దీవెనలు అనుగ్రహించును గాక!

కృతజ్ఞతా మరియు ఆశీర్వాదాలతో,

క్రీస్తులో మీ



**సిఏ .ఎల్. నెల్సన్,**

కోశాధికారి

## INDEPENDENT AUDITOR'S REPORT ON FINANCIAL STATEMENTS

To
The Members of
M/S. FRIENDS MISSIONARY PRAYER BAND

**Report on the Financial Statements:**
We have audited the Financial Statements of M/S. FRIENDS MISSIONARY PRAYER BAND, 29, High School Road, Ambattur, Chennai – 600 053 ("the Society"), which comprise of Balance Sheet as at 31st March 2025, the Income & Expenditure account and the Receipts and Payments account for the year ended 31st March 2025 and the notes to the financial statements consisting of summary of significant accounting policies.

In our opinion and to the best of our information and according to the explanations given to us,

> Subject to our "Observations on Financial Systems and Statements" attached to this Report, these Financial Statements of accounts of **M/S. FRIENDS MISSIONARY PRAYER BAND** give a true and fair view of the financial position of the Society as at 31st March 2025 and of its financial performance for the year then ended in accordance with the Accounting Standards issued by the Institute of Chartered Accountants of India (ICAI).

**Basis for Opinion:**
We have conducted our audit in accordance with Standards on Auditing (SAs) issued by the Institute of Chartered Accountants of India. Our responsibilities under those standards are further described in the *Auditor's Responsibilities for the Audit of the Financial Statement* section of our report. We are independent of the "M/s. Friends Missionary Prayer Band, Chennai" in accordance with the Code of Ethics issued by the ICAI, and have fulfilled our other ethical responsibilities in accordance with the Code of Ethics. We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our opinion.

**Responsibilities of Management and those charged with Governance for the Financial Statement:**
Management is responsible for the preparation and fair presentation of these financial statements that give a true and fair view of the state of affairs and results of operations in accordance with the accounting principles generally accepted in India. This responsibility includes the design, implementation and maintenance of internal control relevant to the preparation and presentation of these Financial Statements that give a true and fair view and are free from material misstatement, whether due to fraud or error.

J S A S ASSOCIATES CHARTERED ACCOUNTANTS FRN: 014858S CHENNAI-40

Old No.: 92/7, New No.:46/7, 3rd Floor, T-Block (T-92) 5th Main Road, Annanagar, Chennai - 600 040.
Tel.: 044-4855 1833, 044-2626 3800, E-mail : office.jsas@gmail.com, Website : www.cajsas.com

In preparing the financial statements, management is responsible for assessing the entity's ability to continue as a going concern, disclosing, as applicable, matters related to going concern and using the going concern basis of accounting unless management either intends to liquidate the entity or to cease operations, or has no realistic alternative but to do so.

Those charged with governance are responsible for overseeing the Organization's financial reporting process.

**Auditor's Responsibilities for the Audit of the Financial Statement:**
Our objectives are to;

1. Obtain reasonable assurance about whether the financial statements as a whole is free from material misstatement, whether due to fraud or error, and to issue an auditor's report that includes our opinion. Reasonable assurance is a high level of assurance, but is not a guarantee that an audit conducted in accordance with Standards on Auditing (SAs) will always detect a material misstatement when it exists. Misstatements can arise from fraud or error and are considered material if, individually or in the aggregate, they could reasonably be expected to influence the economic decisions of users taken on the basis of these financial statements.

   As part of an audit in accordance with SAs, we exercise professional judgment and maintain professional skepticism throughout the audit. Identify and assess the risks of material misstatement of these Financial Statements, whether due to fraud or error, design and perform audit procedures responsive to those risks, and obtain audit evidence that is sufficient and appropriate to provide a basis for our opinion. The risk of not detecting a material misstatement resulting from fraud is higher than for one resulting from error, as fraud may involve collusion, forgery, intentional omissions, misrepresentations, or the override of internal control.

2. Obtain an understanding of internal control relevant to the audit in order to design audit procedures that are appropriate in the circumstances, but not for the purpose of expressing an opinion on the effectiveness of the entity's internal control.

3. Evaluate the appropriateness of accounting policies used and the reasonableness of accounting estimates, if any, and related disclosures made by management.,

4. Evaluate the overall presentation, structure and content of these Financial Statements, including the disclosures, and whether these Financial

Statements represent the underlying transactions and events in a manner that achieves fair presentation.

5. We have communicated with those charged with governance regarding, among other matters, significant audit findings, including any significant deficiencies in internal control that we identified during our audit.

Our responsibility is to express an opinion on these Financial Statements based on our audit. We conducted our audit in accordance with the Standards of Auditing (SA) as prescribed by the Institute of Chartered Accountants of India (ICAI). These Standards require that we comply with ethical requirements and plan and perform the audit to obtain reasonable assurance about whether these financial statements are free from material misstatements.

An audit involves performing procedures to obtain audit evidence about the amounts and disclosures in these Financial Statements. The procedures selected depend on the auditor's judgment, including the assessment of the risks of material misstatement, of these Financial Statements, whether due to fraud or error. In making those risk assessments, the auditor considers the internal control relevant to the entity's preparation and fair presentation of these Financial Statements in order to design audit procedures that are appropriate in the circumstance, but not for the purpose of expressing an opinion on the effectiveness of the entity's internal control. An audit also includes evaluating the appropriateness of the accounting policies used and the reasonableness of the accounting estimates made by the management, as well as evaluating the overall presentation of these financial statements.

We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our audit opinion.

For J S A S & Associates
Chartered Accountants
(FRN. 014859S)

John Ravindran Moses
Partner
(Mem. No. 028566)
UDIN : 25028566BMMAIF8339

Place: Chennai
Date: 20.09.2025

**FRIENDS MISSIONARY PRAYER BAND**

29 High School Road, Ambattur, Chennai - 600053

**BALANCE SHEET AS AT 31ST MARCH 2025**

(Amount in Rs.)

| Particulars | Note | Value as at 31-03-2025 | Value as at 31-03-2024 |
|---|---|---|---|
| **Sources of Funds** | | | |
| **NPO Funds** | 3 | | |
| Unrestricted Funds | | 47,03,10,280 | 50,97,50,339 |
| Restricted Funds | | 41,08,89,339 | 40,55,61,355 |
| | | 88,11,99,619 | 91,53,11,695 |
| **Current liabilities** | | | |
| Other current liabilities | 4 | 3,11,85,630 | 4,22,94,335 |
| | | 3,11,85,630 | 4,22,94,335 |
| **Total** | | **91,23,85,249** | **95,76,06,030** |
| **Application of Funds** | | | |
| **Non-current assets** | | | |
| Property, Plant and Equipment and Intangible assets | 5 | | |
| Property, Plant and Equipment | | 45,63,35,205 | 42,75,93,432 |
| Construction in Progress | | 1,61,94,770 | 2,39,67,357 |
| Non Current Investments | 6 | 23,51,25,992 | 16,67,02,782 |
| | | 70,76,55,967 | 61,82,63,571 |
| **Current assets** | | | |
| Current Investments | | 14,80,42,938 | 24,08,45,222 |
| Cash and bank balances | 7 | 1,06,32,957 | 3,31,55,134 |
| Other current assets | 8 | 4,60,53,388 | 6,53,42,103 |
| | | 20,47,29,283 | 33,93,42,459 |
| **Total** | | **91,23,85,249** | **95,76,06,030** |

The accompanying notes 1 to 15 are an integral part of the financial statements

**For J S A S & ASSOCIATES**
**Chartered Accountants**
**(Firm Registration No. 014859S)**

John Ravindran Moses
Partner
(Membership No. 028566)
UDIN: 25028566BMMAIF8339

Place: Chennai
Date: 20.09.2025

L.NELSON
TREASURER

VIJAY PRASANNA ISAAC
GENERAL SECRETARY

**FRIENDS MISSIONARY PRAYER BAND**

29 High School Road, Ambattur, Chennai - 600053

**Income and Expenditure Account for the year ended 31st March 2025**

(Amount in Rs.)

| Particulars | Note | Year ended 31-03-2025 | Year ended 31-03-2024 |
|---|---|---|---|
| **Income** | | | |
| Foreign Contribution Received | 9 | 2,80,34,736 | 3,65,88,512 |
| Domestic Receipts | 10 | 77,82,40,650 | 74,62,71,624 |
| Other Income | 11 | 2,78,28,578 | 2,42,16,353 |
| **Total Income** | | **83,41,03,964** | **80,70,76,490** |
| | | | |
| **Expenses:** | | | |
| Program Expenses | 12 | 65,23,45,564 | 62,23,95,744 |
| Administration Expenses | 13 | 7,59,63,227 | 6,45,63,566 |
| Employee Benefits | 14 | 10,72,92,576 | 9,75,65,615 |
| Depreciation and amortization expense | 15 | 3,79,42,655 | 3,63,82,491 |
| **Total expenses** | | **87,35,44,023** | **82,09,07,416** |
| | | | |
| **Excess of Expenditure over Income** | | 3,94,40,059 | 1,38,30,927 |
| The accompanying notes 1 to 15 are an integral part of the financial statements | | | |

The accompanying notes 1 to 15 are an integral part of the financial statements

**For J S A S & ASSOCIATES**
**Chartered Accountants**
**(Firm Registration No. 014859S)**

**John Ravindran Moses**
**Partner**
**(Membership No. 028566)**
UDIN : 25028566BMMAIF8339

Place: Chennai
Date: 20.09.2025

**L.NELSON**
**TREASURER**

**VIJAY PRASANNA ISAAC**
**GENERAL SECRETARY**

**FRIENDS MISSIONARY PRAYER BAND**

**Notes forming part of the Financial Statements for the year ended, 31st March, 2025**

**5. Property, Plant and Equipment and Intangible Assets (owned assets)** (Amount in Rs.)

| PARTICULARS | W.D.V. AS ON 31 March-2024 | ADDITIONS 2024 - 2025 | Capitalized Amt | DELETIONS 2024 - 2025 | GROSS BLOCK | RATE OF DEPRECIATION | DEPRECIATION AMOUNT | W.D.V. AS ON 31-MAR-2025 |
|---|---|---|---|---|---|---|---|---|
| Bicycle | 11,98,252 | 21,316 | | | 12,19,568 | 10% | 1,21,132 | 10,98,436 |
| Building on Lease Land | 68,384 | - | | | 68,384 | 10% | 6,838 | 61,546 |
| Buildings | 24,95,47,735 | 5,30,92,375 | | | 30,26,40,110 | 10% | 2,79,77,558 | 27,46,62,551 |
| Computer | 4,06,359 | 12,17,864 | | | 16,24,223 | 40% | 4,73,462 | 11,50,761 |
| Equipment | 2,55,46,067 | 52,87,450 | | | 3,08,33,517 | 15% | 42,88,258 | 2,65,45,260 |
| Four/Six Wheelers | 1,14,85,468 | - | | | 1,14,85,468 | 15% | 17,22,820 | 97,62,648 |
| Furniture & Fittings | 19,72,782 | 7,23,665 | | | 26,96,447 | 10% | 2,39,719 | 24,56,728 |
| Generator | 33,88,138 | 21,88,403 | | | 55,76,541 | 15% | 6,77,713 | 48,98,828 |
| Land | 12,03,56,536 | - | | | 12,03,56,536 | 0% | - | 12,03,56,536 |
| Motor Cycle/Scooter | 1,36,23,710 | 42,52,355 | | 99,000 | 1,77,77,065 | 15% | 24,35,154 | 1,53,41,911 |
| **Sub Total** | **42,75,93,432** | **6,67,83,428** | - | **99,000** | **49,42,77,860** | | **3,79,42,655** | **45,63,35,205** |
| **Construction In Progress** | | | | | | | | |
| **INDIAN ACCOUNT** | | | | | | | | |
| Jhansi Home | 16,000 | | 16,000 | | - | 0% | - | - |
| Ambakani Home | 14,04,545 | | | | 14,04,545 | 0% | - | 14,04,545 |
| Poondi Project | 9,02,798 | 30,07,406 | 39,10,204 | | - | 0% | - | - |
| Gangupada Home | 5,00,000 | 21,09,565 | | | 26,09,565 | 0% | - | 26,09,565 |
| Kawant Home | 2,40,122 | | | | 2,40,122 | 0% | - | 2,40,122 |
| Home Sangavi | 12,29,912 | 3,97,205 | 16,27,117 | | - | 0% | - | - |
| Taloda Home | 4,60,115 | 2,46,073 | | | 7,06,188 | 0% | - | 7,06,188 |
| Sarasmal Girls Home | 4,90,401 | 13,00,000 | 17,90,401 | | - | 0% | - | - |
| Netrang Home | 61,570 | 2,92,860 | | | 3,54,430 | 0% | - | 3,54,430 |
| Pandeni Home | 5,00,000 | 14,76,670 | | | 19,76,670 | 0% | - | 19,76,670 |
| Pathalgaon Home | 6,91,200 | | | | 6,91,200 | 0% | - | 6,91,200 |

Friends Missionary Prayer Band • 25, High School Road, Ambattur, Ch-53

S A S & ASSOCIATES • FRN: 014509S CHENNAI-40 • CHARTERED ACCOUNTANTS

**FRIENDS MISSIONARY PRAYER BAND**

**Notes forming part of the Financial Statements for the year ended, 31st March, 2025**

**5. Property, Plant and Equipment and Intangible Assets (owned assets)** (Amount in Rs.)

| PARTICULARS | W.D.V. AS ON 31 March-2024 | ADDITIONS 2024 - 2025 | Capitalized Amt | DELETIONS 2024 - 2025 | GROSS BLOCK | RATE OF DEPRECIATION | DEPRECIATION AMOUNT | W.D.V. AS ON 31-MAR-2025 |
|---|---|---|---|---|---|---|---|---|
| Nelli Rehinius Building | 28,61,526 | 36,26,373 | 64,87,899 | | - | 0% | - | - |
| Kustagi | 3,66,067 | | 3,66,067 | | - | 0% | - | - |
| Indur Church | 4,02,642 | | 4,02,642 | | - | 0% | - | - |
| Premnagar Church | 3,00,595 | | 3,00,595 | | - | 0% | - | - |
| Khai Church | 2,05,160 | | 2,05,160 | | - | 0% | - | - |
| Ettiwadi Church | 2,14,727 | | 2,14,727 | | - | 0% | - | - |
| Ishlapuram Church | 89,959 | | 89,959 | | - | 0% | - | - |
| RCPS | | 10,56,845 | | | 10,56,845 | 0% | - | 10,56,845 |
| LTI Periyamalai | | 15,77,900 | | | 15,77,900 | 0% | - | 15,77,900 |
| Home Selemba | | 45,000 | | | 45,000 | 0% | - | 45,000 |
| **FCRA ACCOUNT** | | | | | | | | |
| Dumka Multi Purpose Hall | 25,60,815 | 4,30,478 | 29,91,293 | | - | 0% | - | - |
| Dhalbumgarh Home | 69,11,544 | 33,72,912 | 1,02,84,456 | | - | 0% | - | - |
| Jhansi Home | 35,57,659 | 69,58,373 | 1,05,16,032 | | - | 0% | - | - |
| Khegam Hostel | | 24,91,784 | 24,91,784 | | - | 0% | - | - |
| Joshipur Home | | 2,35,248 | 2,35,248 | | - | 0% | - | - |
| Home Pipalwada | | 9,89,583 | 9,89,583 | | - | 0% | - | - |
| RCPS | | 1,01,73,208 | 1,01,73,208 | | - | 0% | - | - |
| Home Kawant | | 55,32,305 | | | 55,32,305 | 0% | - | 55,32,305 |
| **Sub Total** | **2,39,67,357** | **4,53,19,788** | **5,30,92,375** | - | **1,61,94,770** | | - | **1,61,94,770** |
| **TOTAL** | **45,15,60,789** | **11,21,03,216** | **5,30,92,375** | **99,000** | **51,04,72,630** | | **3,79,42,655** | **47,25,29,975** |

**FRIENDS MISSIONARY PRAYER BAND**

**Notes forming part of the Financial Statements for the year ended, 31st March, 2025**

| Sl. No | Particulars | Year ended 31-03-2025 | Year ended 31-03-2024 |
|---|---|---|---|
| 9 | **Foreign Contribution Received** | | |
| | Donation - Building | 1,92,83,687 | 2,28,41,659 |
| | Donation - Christmas Gift | 93,775 | 8,000 |
| | Donation - Church Expenses | 14,25,125 | 21,94,606 |
| | Donation Community Dev - Camp | - | 11,76,410 |
| | Donation Community Dev - Child Care | - | 7,95,603 |
| | Donation Community Dev - Education | - | 24,26,428 |
| | Donation General | - | 93,219 |
| | Donation HR Study Scholarship | 5,61,371 | - |
| | Donation Medical | 59,13,878 | 37,69,053 |
| | Donation - Monthly Pledge | 5,99,188 | 26,89,797 |
| | Donation Training & Development | 1,57,713 | 5,93,739 |
| | **Total Foreign Contribution Received** | **2,80,34,736** | **3,65,88,512** |
| | | | |
| 10 | **Domestic Receipts** | | |
| | Donation - Annual Meet | 95,93,642 | 61,27,849 |
| | Donation - Adult Literacy | 19,600 | 41,750 |
| | Donation - Building | 1,02,41,965 | 71,89,935 |
| | Donation - Calamity Releif | 1,12,913 | 37,93,392 |
| | Donation - Children Home Maintenance | 7,19,650 | 27,00,346 |
| | Donation - Christmas Gift | 4,20,09,163 | 3,85,48,546 |
| | Donation - Church Construction | 7,06,95,954 | 6,30,15,068 |
| | Donation Community Dev - Camp | 1,38,24,739 | 65,70,994 |
| | Donation Community Dev - Child Care | 16,89,35,695 | 16,05,92,330 |
| | Donation Community Dev - Education | 69,44,236 | 54,57,718 |
| | Donation Community Dev - Health Care | 10,23,140 | 3,89,946 |
| | Donation - Field Equipment | 6,24,860 | 2,15,480 |
| | Donation - General | 4,60,25,172 | 5,15,38,971 |
| | Donation - HR Study Scholarship | 24,04,249 | 15,03,848 |
| | Donation - Linguistic Work | 16,70,150 | 10,41,300 |
| | Donation - Medical | 47,31,481 | 56,92,173 |
| | Donation - Monthly Pledge | 38,55,35,474 | 37,07,49,718 |
| | Donation - Music & Media | 3,11,018 | 3,89,891 |
| | Donation - National Missionaries Conference | 1,30,620 | 54,70,495 |
| | Donation - Pension fund | 1,50,700 | 10,31,403 |
| | Donation - Through Field Congregation | 1,04,482 | 14,51,066 |
| | Donation - Training & Development | 64,13,907 | 48,19,375 |
| | Donation - Vehicle | 59,61,840 | 79,31,880 |
| | Donation - Vocational Training | 56,000 | 8,150 |
| | **Total Domestic Receipts** | **77,82,40,650** | **74,62,71,624** |

**FRIENDS MISSIONARY PRAYER BAND**

**Notes forming part of the Financial Statements for the year ended, 31st March, 2025**

| Sl. No | Particulars | Year ended 31-03-2025 | Year ended 31-03-2024 |
|---|---|---|---|
| 11 | **Other income** | | |
| | Bank Interest- Savings Bank A/c | 10,46,216 | 11,87,759 |
| | Fixed Deposit Interest | 2,64,57,513 | 2,21,64,730 |
| | Interest on Income Tax Refund | 1,89,699 | - |
| | Miscellaneous Income | 1,35,150 | 4,39,364 |
| | Sale of Vehicles | - | 4,24,500 |
| | **Total other income** | **2,78,28,578** | **2,42,16,353** |
| 12 | **Program Expenses** | | |
| | **FOREIGN CONTRIBUTION A/C PAYMENTS** | | |
| | Community Dev Educational Expenses | 6,18,990 | 19,13,951 |
| | Community Dev Child Care Expenses | 1,52,442 | 12,99,167 |
| | Community Dev Project Medical Care | 1,35,484 | 17,78,273 |
| | **DOMESTIC PAYMENTS** | | |
| | Calamity Relief Expenses | 26,09,749 | 8,73,428 |
| | Children Education Expenses | 2,43,79,709 | 2,33,64,884 |
| | Children HR Study Scholarship Expenses | 79,23,222 | 77,22,611 |
| | Christmas Gift | 3,82,07,925 | 3,72,96,538 |
| | Church Expenses Support | 7,28,55,649 | 5,58,35,367 |
| | Community Dev Camp Expenses | | |
| | Training & Development | 82,89,668 | 91,95,688 |
| | Community Dev Camp Exp | 5,82,32,246 | 5,50,70,727 |
| | Linguistic Work | 9,89,036 | 12,87,702 |
| | Community Development Expenses | | |
| | Medical Care Expenses | 37,83,233 | 36,80,851 |
| | Child Care Expenses | 17,52,91,439 | 16,89,50,150 |
| | Educational Expenses | 6,91,971 | 6,83,452 |
| | Vocational Training Expenses | 12,50,000 | 18,75,000 |
| | Adult Literacy | 5,15,421 | 67,961 |
| | General, Hospitality & Maintenance | | |
| | Mission Field | 52,54,507 | 70,02,729 |
| | Others | 6,41,732 | 5,48,987 |
| | Medical Expenses | | |
| | Mission Field | 86,29,299 | 83,94,045 |
| | Meeting Expenses | | |
| | Mission Field | 16,42,872 | 3,93,674 |
| | Annual Meet Expenses | 82,09,923 | 82,45,163 |
| | National Missionaries Conference Exp. | - | 1,70,33,224 |
| | Postage & Courier | | |
| | Mission Field | 1,76,195 | 2,02,359 |
| | Magazine Postage | 27,83,684 | 35,30,101 |

FRIENDS MISSIONARY PRAYER BAND

Notes forming part of the Financial Statements for the year ended, 31st March, 2025

| Sl. No | Particulars | Year ended 31-03-2025 | Year ended 31-03-2024 |
|---|---|---|---|
| | Printing & Stationary | | |
| | Mission Field | 6,91,739 | 18,08,710 |
| | Magazine Printing | 97,26,173 | 1,06,47,679 |
| | Promotional Material Expenses | 82,12,061 | 71,77,945 |
| | Rent & Rates | | |
| | Mission Field | 94,26,747 | 96,24,877 |
| | Repairs & Renewals | | |
| | Mission Field | 71,35,052 | 92,91,816 |
| | Salary & Allowances | | |
| | Mission Field | 11,80,58,120 | 10,31,71,756 |
| | Mobilization | 3,82,00,638 | 3,07,78,118 |
| | Staff Higher Study Expenses | 3,16,614 | 2,76,992 |
| | Telephone & Trunk Calls | | |
| | Mission Field | 22,36,340 | 21,90,859 |
| | Travelling Expenses | | |
| | Mission Field | 1,95,83,990 | 1,78,24,587 |
| | Vehicle Maintenance | | |
| | Mission Field | 1,54,93,695 | 1,33,56,374 |
| | **Total Program expense** | **65,23,45,564** | **62,23,95,744** |
| 13 | **Administration Expenses** | | |
| | **FOREIGN CONTRIBUTION A/C PAYMENTS** | | |
| | Bank Charges | 33,303 | 67,892 |
| | General, Hospitality & Maintenance | 98,360 | - |
| | Repairs & Renewals | 1,34,250 | 10,93,750 |
| | Meeting Expenses | - | 42,190 |
| | Travelling Expenses | 3,87,016 | - |
| | **DOMESTIC PAYMENTS** | | |
| | Audit Fees & Other Expenses | 2,41,760 | 2,65,500 |
| | Bank Charges | 3,86,925 | 4,07,834 |
| | FBF Gift | 6,15,455 | 5,32,800 |
| | General, Hospitality & Maintenance | 45,25,459 | 31,68,873 |
| | Legal Fees | 1,56,000 | 24,173 |
| | Meeting Expenses | 70,37,375 | 31,63,623 |
| | Office Maintenance | 42,47,596 | 36,87,186 |
| | Postage & Courier | 30,98,702 | 26,61,376 |
| | Printing & Stationary | 96,83,751 | 91,34,836 |
| | Rent & Rates | 2,88,17,369 | 2,65,88,779 |
| | Repairs & Renewals | 60,94,616 | 43,11,736 |
| | SBF Gift | 2,21,600 | 1,07,821 |
| | Subscription To Other Missions | 50,000 | |

R. Nelson

Friends Missionary Prayer Band

J S A S & ASSOCIATES CHARTERED ACCOUNTANTS FRN:014851S CHENNAI-40

**FRIENDS MISSIONARY PRAYER BAND**

**Notes forming part of the Financial Statements for the year ended, 31st March, 2025**

| Sl. No | Particulars | Year ended 31-03-2025 | Year ended 31-03-2024 |
|---|---|---|---|
| | Taxes & Insurance | 8,94,597 | 10,16,742 |
| | Taxes & Rates | 5,02,993 | 6,31,069 |
| | Telephone & Trunk Calls | 10,95,467 | 11,65,536 |
| | Travelling Expenses | 53,95,821 | 43,04,587 |
| | Vehicle Maintenance | 22,44,812 | 21,87,263 |
| | **Total Administration Expenses** | **7,59,63,227** | **6,45,63,566** |
| | | | |
| 14 | **Employee Benefits** | | |
| | **FOREIGN CONTRIBUTION A/C PAYMENTS** | | |
| | Staff Medical Expenses | 24,11,380 | 33,70,660 |
| | **DOMESTIC PAYMENTS** | | |
| | Contribution To EPF | 2,00,44,233 | 2,38,57,621 |
| | EPF Damages | 1,63,74,869 | 1,53,60,108 |
| | EPF- Interest | 84,93,788 | 74,11,146 |
| | Medical Expenses | 1,26,75,971 | 86,67,644 |
| | Pension Expenses | 1,45,24,686 | 1,22,04,413 |
| | Gratuity | 86,68,610 | 52,33,295 |
| | Salary & Allowances | 1,63,47,284 | 1,45,28,978 |
| | Staff Welfare | | |
| | Holiday Allowance | 24,48,401 | 21,15,178 |
| | Warm Cloth Allowance | 23,31,300 | 28,26,600 |
| | Staff Welfare - General | 29,72,054 | 19,89,972 |
| | **Total Employee Benefits** | **10,72,92,576** | **9,75,65,615** |
| | | | |
| 15 | **Depreciation and amortization expense** | | |
| | on tangible assets (Refer note 6) | 3,79,42,655 | 3,63,82,491 |
| | **Total Depreciation and amortization expense** | **3,79,42,655** | **3,63,82,491** |

# 1 నవంబర్

శనివారం

### పుట్టిన రోజు

క్లైథియాంజిన్ వైపై, తంగ్‌లాల్ జౌ,
శ్రీమతి మేరి ముర్ము దినేష్

## జమ్మూ

### నౌషేరా

#### షేక్ సుభానీ & బాక్యా

2 కొత్త కుటుంబాలు ఆరాధనకు హాజరవుతున్నాయి. మద్యపాన వ్యసనం నుండి సుమిత్ విముక్తి పొంది ఇప్పుడు చర్చికి సేవలకు హాజరవుతున్నాడు. మన విశ్వాసి మమత తన పశువులతో అడవి నుండి తిరిగి వస్తుండగా స్పృహ కోల్పోయి కుప్పకూలిపోయినప్పుడు, ప్రభువు ఆమెను అద్భుతంగా రక్షించగా, ఆమె తిరిగి సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చింది. ఛాతి నొప్పి కారణంగా ఆసుపత్రిలో చేరిన సుందరి విశ్వాసుల ప్రార్థనల ద్వారా స్వస్థత పొంది క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చింది.

రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న అంజలి స్వస్థత కోసం. గౌరవ్ కుమార్ నిరంతర వణుకు నుండి మరియు నరేష్ నిరంతర దగ్గు నుండి స్వస్థత కోసం. మద్యపాన వ్యసనం కారణంగా విశ్వాసంలో వెనక్కి తగ్గిన విశ్వాసి రమేష్ పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి రావాలని. భర్తను కోల్పోయిన రాందేవి యొక్క ఓదార్పు మరియు ఆమె పిల్లలు ఆమెను జాగ్రత్తగా చూసుకోవాలని. సైన్యంలో చేరాలని కోరుకునే కమల్ కోసం.

### రాంఘర్

#### జాన్ ఎజుంగ్ &లిబెని జామి

కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. ఫల్లాలో సత్సంగ్ కార్యక్రమం మరియు ఫరారి వోవాల్లో ఫాలోఅప్ నిర్వహించబడ్డాయి. కొండచరియలు విరిగిపడిన తర్వాత సమీపంలోని రాంనగర్, సునేతార్, ఉధక్, సుర్ని, ఫ్రే మరియు టాగన్ గ్రామాలలో రోడ్లు క్రమంగా తెరుచుకుంటున్నాయి, కానీ ఈ గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య ఇంకా సాధ్యం కాలేదు. మిషనరీ పిల్లలు కాలేబ్ ఎజుంగ్ మరియు ఏంజెల్ ఎజుంగ్ విద్యా సంవత్సరం మధ్యలో ప్రవేశం పొందారు.

కొండచరియలు విరిగిపడిన కొన్ని గ్రామాలు ఇప్పటికీ అనుసంధానం మరియు నిత్యావసర వస్తువుల లభ్యత కోసం ఇబ్బంది పడుతున్నాయి. పునరుద్ధరణ పూర్తిగా జరగాలని ప్రార్థించండి. ఈశాన్య ప్రాంతానికి చెందిన ఈ సమాజ ప్రజలు మరియు సంస్కృతిలో భిన్నంగా ఉన్నందున మిషనరీలను అంగీకరించడానికి. సాతాను బానిసత్వంలో ఉన్న చాలామంది నిజమైన దేవుని వెలుగు ద్వారా విముక్తి పొందటానికి. రాంనగర్‌లో ఒక ఆరాధన కేంద్రం ఏర్పాటు చేయబడాలని మరియు సువార్త విని ఆరాధనకు హాజరు కావడానికి. గాస్పల్ ట్రాక్ట్స్ తీసుకున్న వారి కొరకు. మంత్రవిద్యతో బాధపడుతున్న మోహన్ లాల్ మరియు మానసిక నిరాశతో పోరాడుతున్న అతని కుమార్తె విడుదల కోసం.

## 2 నవంబర్
ఆదివారం

# హిమాచల్

## కర్సోగ్

### పవన్ కుమార్ & ప్రభాషిణి దేవి

4 సంవత్సరాల సంజయ్ అసాధారణంగా వేగవంతమైన హృదయ స్పందన రేటు ఉంది మరియు అతనికి శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించిన వైద్యులు చెప్పారు. విశ్వాసులు అతని కోసం తీవ్రంగా ప్రార్థించగా ప్రభువు అతన్ని స్వస్థపరిచాడు. అనంతరం అతన్ని పరీక్షించిన వైద్యులు ఆశ్చర్యపోయారు. మా మిషనరీ కుమార్తె ఏంజెల్ తన ఎకడమిక్ ఇబ్బందులను ఎదుర్కోవడానికి ప్రభువు సహాయం చేశాడు. విశ్వాసంలో పెరుగుతున్న బసంత్‌పూర్ ఫీల్డ్‌లోని పిల్లలను బట్టి. రియాకు సురక్షితమైన ప్రసవాను బట్టి. పరిచర్యకు సందీప్ కుమార్ చురుకైన మద్దతును బట్టి.

ప్రీతి సురక్షితమైన ప్రసవం కొరకు. బసంత్‌పూర్‌లో ఒక చిన్న చర్చిని నిర్మించడానికి సంజయ్ తన భూమిలో కొంత భాగాన్ని చర్చి కోసం విరాళం ఇచ్చునట్లు ప్రభువు అతని హృదయాన్ని కదిలించాలని. సువార్తను వ్యతిరేకించే కొంతమంది వ్యక్తుల నుండి ప్రభువు రక్షణ కోసం, విశ్వాసులను హింసించడానికి కారణాన్ని కనుగొనడానికి వారు మన పనిని పర్యవేక్షిస్తున్నారు. బసంత్‌పూర్ సహవాసంలో కొత్త వ్యక్తులు చేరడానికి, వారు ఆత్మీయంగా ఎదుగునట్లు.

## థానేదార్

### జెబర్సన్ బి & గాయత్రి

ఈ నెల అంతా దేవుని రక్షణను బట్టి. భారీ వర్షాలు వల్ల నష్టాలు ఉన్నప్పటికీ, దేవుడు మమ్మల్ని, మా చుట్టుపక్కల ప్రాంతాలను మరియు మా ఇళ్లను రక్షించాడు. పాక్షిక పునరుద్ధరణ పనులు, ముఖ్యంగా బస్సు సర్వీసులు తిరిగి ప్రారంభమైన తర్వాత, ఎక్కువమంది చర్చికి హాజరు కావడానికి ప్రోత్సహించాయి. రోడ్లు దెబ్బతిన్నప్పటికీ మరియు మూసుకుపోయినప్పటికీ, నాగరోన్ చర్చికి సురక్షితమైన ప్రయాణం కోసం. చర్చికి రావడం ప్రారంభించి తన విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న షెర్సింగ్‌ను బట్టి. కింగల్ చర్చికి ఒక కొత్త కుటుంబం మరియు థానేధర్ చర్చికి ఒక కుటుంబం జోడించబడ్డాయి. కృష్ణ గారి కుమారుని వివాహంను బట్టి.

శీతల్ మరియు ఆదిత్య వివాహాలు ఆయా తేదీలలో జరగాలని, వారి వేడుకలు ప్రార్థనాపూర్వకంగా మరియు కృతజ్ఞతతో ఉండాలని. సమీపంలోని స్వతంత్ర చర్చిలు కల్ట్ బోధనలను వ్యాప్తి చేయకుండా మరియు విశ్వాసులను తప్పుదారి పట్టించకుండా ప్రభువు జోక్యం కాపాడుతున్నందుకు. ఒకప్పుడు విశ్వాసిగా ఉండి ఇప్పుడు వ్యతిరేకిస్తున్న ప్రతాప్ పశ్చాత్తాపపడటానికి మరియు కల్ట్ బోధనలలో చిక్కుకున్న తన సోదరి కోసం. ఖిమి విరిగిన చేతిని నయం చేయడానికి. తీవ్రమైన డయాలసిస్ చికిత్స పొందుతున్న స్వరూప్ మరియు అతని కుటుంబం కోసం. మెదడు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న 6 నెలల వివిత్ మరియు తీవ్ర అనారోగ్యంతో ఉన్న సంజయ్ తండ్రి స్వస్థత పొందాలని.

## 3 నవంబర్
సోమవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి మార్గరెట్ జోతిమణి అసిర్

# పంజాబ్

## బుధ్లాడ

### ప్రతాప్ రహంగ్ & రష్మీ ప్రవ

మంతిరిబెడ, తల్వాడి మరియు మునాక్ గ్రామాలలో నిర్వహిస్తున్న సత్సంగ్‌లను బట్టి. మూడు గ్రామాలలో మహిళా శిక్షణా కార్యక్రమాల ను విజయవంతంగా పూర్తి చేసినందుకు. సులార్, కనక్వాల్ మరియు రాంకర్ పట్టాల్ గ్రామాల ప్రజలు సువార్తను ఆసక్తిగా విన్నందుకు. తీవ్రమైన కడుపు నొప్పితో ఆసుపత్రిలో చేరి స్వస్థత పొందిన రాజి మసీహ్‌ను బట్టి. సురక్షితమైన ప్రసవమైన అమన్‌దీప్ సింగ్‌ను బట్టి. దేవుని మహిమ కోసం అద్భుతంగా జరిగిన మన వాలంటీర్ దశ్‌పాల్ సింగ్ వివాహం.

తల్వాడి, బుధ్లాడ మరియు బరోట్ట గ్రామాలలో ప్రణాళికాబద్ధమైన మహిళా శిక్షణ మరియు యువత సమావేశాలు విజయవంతంగా నిర్వహించబడాలని. సంతానం కొరకు ప్రార్థనాపూర్వకంగా ఎదురుచూస్తున్న విక్రక్ జీత్, విక్కీ సింగ్, శీతల్ మరియు కాజల్ కుటుంబాల కోసం. విశ్వాసుల ఆర్థిక పరిస్థితిని ప్రభువు ఉద్ధరించాలని. పరిచర్యలో ఆసక్తిగా పాల్గొనే రాంసింగ్, సుదేశ్రాణి మరియు జస్పాల్ సింగ్ భద్రత కోసం.

## మాన్సా

### డెబ్రతో బిస్వాస్ మన్నా సింగ్

మక్కా, రాయపూర్, బుర్జ్ బలైకే మరియు అలెక్ గ్రామాలలో సువార్త ప్రకటించబడినందుకు. కొత్త విశ్వాసి రైజింగ్ ఒక దుకాణం తెరవడానికి ప్రభువు సహాయం చేశారు. హర్ష్‌దీప్ కౌర్‌కు దేవుడు మంచి ఉద్యోగాన్ని అందించి ఆమె పేదరికం నుండి బయటకు వచ్చుటకు సహాయం చేశారు. ఇంటిని విడిచిపెట్టి వెళ్ళిన సుజిత్ పశ్చాత్తాపపడి సురక్షితంగా తిరిగి వచ్చినందుకు.

ఇటీవలి కుండపోత వర్షాల కారణంగా దెబ్బతిన్న జీరా సింగ్, బల్దీప్ సింగ్, కుల్దీప్ సింగ్, గిరి సింగ్ మరియు పల్లా సింగ్ ఇళ్ల కోసం - వాటి పునరుద్ధరణకు అవసరమైన వనరులను ప్రభువు అందించాలని. క్రైస్తవ యువత తగిన జీవిత భాగస్వాములను పొందుకునేలా. పొగాకు మరియు మద్యపాన వ్యసనాలతో పోరాడుతున్న వారికి ప్రభువు సహాయం కొరకు. పరిచర్యలో నమ్మకంగా సేవ చేయడానికి చాలామంది యువకులు ముందుకు వచ్చునట్లు.

# 4 నవంబర్
మంగళవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి ముత్త రత్నకుమారి సతీష్

## నిహాల్సింగ్ వాలా / బాగాపురాన

### శివ శంకరన్ & మెర్సీ ఎలిజబెత్

పురుగుమందు ప్రభావం వలన కంటిలో ఇన్‌ఫెక్షన్‌యైన కబీర్ సింగ్ ప్రార్థనల ద్వారా స్వస్థత పొందుకున్నాడు. జ్యోతి మరియు ఆమె 10 ఏళ్ల కుమారుడు ప్రబ్జోత్ తమ బెడ్ రూమ్ లో విషపూరితమైన పాము నుండి రక్షణ పొందారు. అంజలి చేతులు వాపు, తీవ్రమైన కడుపు నొప్పి నుండి స్వస్థత పొందినందుకు.

బేబీ, రోష్ని, మార్గరెట్ – యేషువా కుటుంబం సంతానం కొరకు. అమంగీత్ మంచి ఉద్యోగం పొందాలని. క్రైస్తవ యువత దేవుని యందు భయభక్తులు కలిగిన జీవిత భాగస్వాములతో దీవించబడాలని. మంగళ్, షరీ, గురుప్రీత్, రేషం మరియు బియాంత్ సింగ్ లు మాదకద్రవ్య వ్యసనం నుండి విముక్తి పొందాలని.

## అమృత్‌సర్

### చిత్తరంజన్ టాండీ & తేజస్విత

యేసుక్రీస్తు ప్రభువును అంగీకరించిన వారిని బట్టి. కొన్ని కొత్త గ్రామాలలో 410 మందికి సువార్త ప్రకటించగలిగాము. దేవుడు సుచా సింగ్ మరియు సుమన్ కౌర్‌లను దురాత్మ ప్రభావం నుండి విడిపించాడు. భల్లా మరియు బాల్ కలాన్ గ్రామాలలో రెండు కొత్త ఆరాధన సమూహాలను ప్రారంభించాము. జగదేవ్ కలాన్, తోలనంగల్ మరియు బగ్గేకలాన్ గ్రామాల నుండి అద్భుతమైన స్పందన మరియు కొత్త పరిచయాలు ఏర్పడ్డాయి. విశ్వాసి ఆర్తి కౌర్ తగిన జీవిత భాగస్వామిని పొందుకున్నందుకు. కొత్త పరిచయస్తులైన కుల్దీప్ కౌర్ ప్రార్థన ద్వారా తగిన ఉద్యోగాన్ని పొందారు. పరిచర్యలో ఇంతవరకు ప్రభువును నడిపింపును బట్టి.

కొత్త పరిచయాలైన లవ్ సింగ్, మైందర్ గుర్ప్రీత్, విజయ, అమర్జీత్ మరియు కుల్దీప్ కౌర్ క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. ప్రమాదంలో ముఖానికి తీవ్ర గాయాలు మరియు కాళ్ళు-చేతులకు గాయాలైన విశ్వాసి లఖ్వీందర్ కౌర్ స్వస్థత కోసం. కొత్తగా పరిచయమైన మంజీత్ సింగ్ మరియు మణి సింగ్ డ్రగ్స్ మరియు ఆల్కహాల్ వ్యసనం విడుదల కొరకు. పిత్తాశయంలో కణితులు మరియు రాళ్ళు ఉన్న సిమ్రంజీత్ కౌర్ కు స్వస్థత కొరకు. భల్లా మరియు బాల్ కలాన్ గ్రామాలలో కొత్తగా ప్రారంభించబడిన ఆరాధన సమూహాలు అభివృద్ధి చెందడానికి. ఈ ప్రాంతంలో పరిచర్యను విస్తరించడానికి నిబద్ధత కలిగిన సువార్తికుల కోసం.

# 5 నవంబర్

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*

ఎస్. జయశ్రీ

# ఉత్తరాఖండ్

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & కొంకని సుమిత్రాబెన్

గోరుగవ్ గ్రామంలో సువార్తకు అనుకూల పరిస్థితులను బట్టి. పన్నకాడ గ్రామంలో నిర్వహించిన సోల్ విన్నర్స్ శిక్షణా కార్యక్రమాన్ని బట్టి. కృష్ణ - జోతి కుటుంబానికి ప్రభువు ఒక బిడ్డను ప్రసాదించాడు. మానసికరుగ్మత మరియు కుటుంబంలో అశాంతితో బాధపడుతున్న సుక్వీందర్ కౌర్ ప్రార్థన ద్వారా విముక్తి మరియు శాంతిని పొందింది. కలిపుర గ్రామానికి చెందిన పరంజిత్ కౌర్ విశ్వాసుల నిరంతర ప్రార్థనల ద్వారా సాతాను బంధకాల నుండి విముక్తి పొందారు. చాలా రోజులుగా ఉద్యోగం కోసం తీవ్రంగా ప్రార్థిస్తున్న లలిత్ కుమార్ దేవుని కృపతో మంచి ఉద్యోగం పొందాడు.

గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న 26 ఏళ్ల అన్నిక స్వస్థత కోసం. మద్యానికి బానిసైన విశ్వాసి ధర్మవతి ముగ్గురు కుమారుల కొరకు. రాజేంద్రన్ కుటుంబానికి జీవనోపాధినిచ్చే గేదె మెడలోని కణితి నయం కోసం. శస్త్రచికిత్స తర్వాత తీవ్రమైన కాలు నొప్పి కారణంగా మంచం పట్టిన సుంధా దేవి ప్రభువు నుండి బలం మరియు స్వస్థత పొందాలని.

## దినేష్‌పూర్

### శివ కుమార్ & సుశీల మారక్

విశ్వాసి ధరంపాల్ భార్య అతనికి ప్రార్థనా తైలం రాసి ప్రార్థించినప్పుడు, ప్రభువు అతని రక్త సంక్రమణ మరియు తీవ్రమైన దురద నుండి స్వస్థపరిచాడు. శాంతిని మరియు రాజకుమారి కుటుంబాలు కొత్తగా ఆరాధనకు హాజరు కావడం ప్రారంభించాయి. కర్నాల్ సింగ్ మెదడులో ఉన్న సమస్య నుండి స్వస్థత పొందాడు.

సువార్త విన్న యువకులు- కపిల్, జోగేష్, ఆయుష్, అన్ను, ప్రియ, లక్ష్మి మరియు ప్రియాంక రక్షణ కొరకు. గర్భాశయంలో కణితితో బాధపడుతున్న 18 ఏళ్ల ప్రియాంక కోసం. మూత్రపిండాల్లో రాళ్లతో పోరాడుతున్న 10 ఏళ్ల ప్రభు పూర్తి స్వస్థత పొందాలని. సాతాను బానిసత్వంలో ఉన్న కొత్తగా పరిచయమైన సూరజ్, కల్పన మరియు కౌసల్య విముక్తి కోసం.

# 6 నవంబర్
గురువారం

## మల్ధన్‌చూర్
### శిశుపాల్ & అనిత

డారి గ్రామంలో జరిగిన ఆరాధన సేవ సమయంలో, క్రైస్తవ పరిచర్యను వ్యతిరేకించే వ్యక్తులు బల వంతంగా గుమిగూడి ఆరాధనను ఆపి, కానుక, మొబైల్ ఫోన్ మరియు బైబిళ్లను తీసుకెళ్లారు. వారు విశ్వాసులలో ఒకరి కుమార్తెపై కూడా దాడి చేశారు. ఈ సంఘటన జరిగినప్పటికీ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడానికి ప్రభువు బృందానికి సహాయం చేశాడు మరియు మా స్థానిక సువార్తికుడు క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చాడు. మయూర్ కౌర్‌ను దరాత్మ బారి నుండి విడిపించినందుకు.

నేహా, స్వాతి, సోనియా మరియు కీతు సురక్షిత ప్రసవం కోసం. హింసను ఎదుర్కొంటున్న విశ్వాసులు తమ విశ్వాసంలో బలపడటానికి. పిత్తాశయ వ్యాధితో బాధపడుతున్న మా మిషనరీ భార్య స్వస్థత కోసం. హింసకుల దుష్ట కుట్రల నుండి మా మిషనరీలు మరియు విశ్వాసులందరి పై ప్రభువు రక్షణ కోసం.

## హర్యానా
## ఫతేహాబాద్
### డేవిడ్ & జెబ గ్రేస్

చాలా సంవత్సరాలుగా మానసిక నిరాశతో బాధపడుతున్న తేజ్‌పాల్ ప్రార్థన ద్వారా విముక్తి పొందాడు. ఈ అద్భుతం ద్వారా దేవుని శక్తిని గుర్తించిన గ్రామస్తులకు అతని స్వస్థత ఒక సాక్ష్యంగా మారింది. 7గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. శాస్త్రి నగర్‌లో ఒక చిన్న ప్రార్థనా బృందం ప్రారం భించబడింది. గుండె జబ్బు నుండి సుభాష్ స్వస్థత పొందాడు.

సువార్తను ఆసక్తిగా విన్న హనుమాన్‌సింగ్ క్రీస్తుపై విశ్వాసముంచాలని. ఇటీవల సువార్త సమావేశాలు నిర్వహించిన అశోక్ నగర్ మరి యు హిజ్రావన్ కలాన్‌లో ఫలవంతమైన పరిచర్య కోసం. పిత్తాశయ వ్యాధితో బాధపడుతున్న 22 ఏ ళ్ల రాజేష్ స్వస్థత కోసం. ప్రమోద్, శివ మరియు సునీతను దురాత్మ ప్రభావం నుండి విముక్తి కోసం. గత మూడు సంవత్సరాలుగా తప్పిపోయిన సందేశ్ సురక్షితంగా కనుగొనబడాలని.పాటియా కాలనీ, కసుంబి, జాన్సల్ మరియు హిజ్రావన్ కలాన్ గ్రామాలలో చర్చిల నిర్మాణం కోసం.

# 7 నవంబర్

శుక్రవారం

**పుట్టిన రోజు**

బాలసుబ్రమణ్యన్

## తోషం

### అజయ్ బర్డే & షైతుల్ గెహ్లోద్

ఇటీవల జరిగిన యువకుల సమావేశంలో, రాత్రి ఉపవాస ప్రార్థనలో చాలా మంది యువకులు పాల్గొన్నారు. సుమిత్రా దేవి కుమారుడు ఓషిక్ కంటి వ్యాధి నుండి, తీవ్రమైన తలనొప్పి నుండి భవన్ స్వస్థత పొందాడు. కుటుంబ కలహాల కారణంగా తన భర్త నుండి విడిపోయిన సన్నీ భార్య నిరంతర ప్రార్థనకు ప్రతిస్పందనగా పశ్చాత్తాపపడి ఇప్పుడు తన కుటుంబంతో తిరిగి కలిసింది.

సుమిత్ర కుటుంబం దైవిక శాంతితో నిండి పోవాలని. దురాత్మ ప్రభావం నుండి ధోనియా విడుదల కోసం. విజయ్, ముగేష్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. పక్షవాతంతో బాధపడుతున్న నన్హే స్వస్థత కొరకు. భివానీ మరియు రేవారి గ్రామాలలో సువార్త ప్రకటనకు ద్వారాలు తెరువబడునట్లు.

## బర్వాలా

### మింటు కుటుం & సుబ్రా బాగ్

ఇటీవలి యువజన శిబిరానికి చాలామంది హాజరై దేవుని ఆశీర్వాదాలను పొందారు. విశ్వాసి కుమార్తె అను జ్వరం మరియు రక్తంలో ఇన్ఫెక్షన్ నుండి ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది. ప్రమాదానికి గురై మానసిక నిరాశతో పోరాడుతున్న మన్దీప్ కొరకు విశ్వాసులు భారంగా ప్రార్థించగా దైవిక స్వస్థత పొందాడు. తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న రోషన్ విశ్వాసుల ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, శారీరక బలహీనతతో బాధపడుతున్న మూర్తి కొరకు. కాళ్ళ నొప్పి మరియు అలసటతో బాధపడుతున్న అంకరాజ్ కొరకు. నాడీ సంబంధిత సమస్య కారణంగా కాళ్ళు వాచిన నరేష్ స్వస్థత కోసం. దుష్టశక్తుల బానిసత్వంలో ఉన్న కొత్తగా పరిచయమైన రంజిత్ సింగ్ విముక్తి కోసం. రాజస్థాన్ మరియు గుజరాత్‌లోని పత్తి పొలాలలో పని చేయడానికి వలస వెళ్ళే విశ్వాసుల రక్షణ కోసం.

## ఆయన కృపచే పునరుద్ధరించబడ్డాడు

మహారాష్ట్రలోని వత్స ప్రాంతానికి చెందిన జితిన్ తన స్నేహితుల ప్రభావంతో క్రైస్తవ విశ్వాసం నుండి వెనక్కి జారిపోయాడు. మద్యం మరియు పాపం ద్వారా చిక్కుకున్న అతను తన శాంతిని మరియు దేవుని ఆశీర్వాదాన్ని కోల్పోయాడు. అనారోగ్యంతో బాధపడుతున్న అతను వైద్యులు మరియు ఇంద్రజాలికుల నుండి సహాయం కోరాడు కానీ ఎటువంటి నివారణను కనుగొనలేక రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించాడు, అయినప్పటికీ ప్రభువు దయతో అతని ప్రాణాలు కాపాడబడ్డాయి. దేవుని సమయంలో, మన స్థానిక సువార్తికుడు అతన్ని కలిసి ప్రార్థించాడు మరియు అతనిని ప్రోత్సహించాడు. ఆ రాత్రి, ప్రభువు అతనికి కలలో కనిపించి స్వస్థత మరియు పునరుద్ధరణను వాగ్దానం చేశాడు. మరుసటి రోజు, జితిన్ పూర్తిగా స్వస్థత పొందాడు. ఈ అద్భుతం ద్వారా, అతని కుటుంబం మొత్తం యేసుక్రీస్తుపై విశ్వాసం ఉంచింది మరియు ఇప్పుడు చర్చిలో ఆయనను ఆనందంగా ఆరాధిస్తుంది. దేవునికే మహిమా!

## 8 నవంబర్
శనివారం

## జీవన్ నగర్

### అలియాకిం జెనా & దీపికా రేఖ

విశ్వాసి అయిన సుధీర్ తన ఇంజనీర్ వృత్తిలో దైవిక రక్షణ కోసం, అతను ప్రమాదంలో చిక్కుకుని స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మా మిషనరీ భార్య అకస్మాత్తుగా బరువు తగ్గడంతో, తగిన వైద్య చికిత్స పొంది ఇప్పుడు పూర్తిగా కోలుకుంది. సిర్సా మరియు ధవలిలోని ప్రార్థన కూడికలలో పాల్గొంటున్న విశ్వాసులు ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదుగుతున్నారు. గత సంవత్సరంగా విశ్వాసంలో వెనక్కి తగ్గిన బితుసింగ్ కుటుంబం పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి వచ్చింది, ఇప్పుడు వారు క్రమంగా చర్చికి హాజరవుతున్నారు. సువార్త ప్రకటన సమయంలో వ్యతిరేకుల కుట్ర వలన జైలు పాలైన మిషనరీ దీపిక సోదరి మీనాకుమారి, ఆమె భర్త మరియు కొడుకు దేవుడు కృప వలన విడుదలయ్యారు.

నోటి క్యాన్సర్‌తో పోరాడుతున్న జాషా స్వస్థత కోసం. ఈ ఫీల్డ్‌లో నమ్మకంగా సేవ చేయడానికి అంకితభావంతో కూడిన సువార్తికులను ప్రభువు లేవనెత్తడం కోసం. క్రైస్తవ విశ్వాసంపై పెరుగుతున్నప్పటికీ పరిచర్య చేస్తున్న సేవకుల ప్రయత్నాలపై దేవుని ఆశీర్వాదం కోసం. మిషనరీ దీపిక ఆరోగ్యం పూర్తిగా పునరుద్ధరించబడటం కోసం. రాబోయే రాత్రి సమావేశాలు, జీసస్ ఫిల్మ్ పరిచర్య మరియు సత్సంగ్ కార్యక్రమాల కోసం.

## ఉత్తర ప్రదేశ్

## పోఖ్రాయాన్

### శాంత కుమార్ & జిన్సీ

గ్రూప్ లీడర్స్ మరియు చర్చి పెద్దల కోసం నిర్వహించిన బైబిల్ స్టడీ శిక్షణకు 100 మందికి పైగా విశ్వాసులు హాజరయ్యారు. వారిలో 20 మంది తమ గ్రామంలో బైబిల్ స్టడీ గ్రూపుకు నాయకత్వం వహించడానికి సిద్ధపడ్డారు. స్థానిక గ్రామ పంచాయతీ వారు చర్చికి హాజరుకాకుండా నిషేధించబడిన టీనేజ్ బాలికల కోసం ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. మూసానగర్ చర్చి విశ్వాసులు ఐక్యత మరియు విశ్వాసంలో పెరుగుతున్నందుకు. ఈ గ్రామంలో నిర్వహిస్తున్న విబిఎస్‌కు 53 మంది పిల్లలు హాజరవుతారు. మహిళల క్లస్టర్ స్థాయి శిక్షణలో 95 మంది మహిళలు పాల్గొని ఆశీర్వదించబడ్డారు.

రెండు రోజుల యువత శిక్షణ మరియు న్యాయ సలహా శిక్షణ విశ్వాసులకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు. మా గ్రామ సమాజ నాయకుడు బల్వాన్ సింగ్, వీరు లాల్, ముకుంద లాలా, అనంత్ రామ్ మరియు అజాబ్ సింగ్ విశ్వాసులైనప్పటికీ వారి విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలును పొందడానికి భయపడుతున్నందున ప్రభువు వారిని బలపరచునట్లు. మంచా మరియు పోఖ్రాయన్‌లోని సిడిసి భవనం పునరుద్ధరణ పూర్తి కావడానికి మరియు స్థానిక అధికారులచే అవసరమైన అనుమతి మంజూరు చేయబడటానికి.

# 9 నవంబర్

ఆదివారం

**పుట్టిన రోజు**

జె. చెల్లదురై, జెరాల్డ్ గ్జేవియర్

## బస్తీ

### శ్రీనివాసన్ & షీబా

పడియపర్‌కు చెందిన నందిని, రాముపూర్‌కు చెందిన రాగిణి ప్రార్థనల ద్వారా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందారు. టిడబ్ల్యూఆర్ బైబిల్ క్విజ్ నిర్వహించబడగా బడేబన్ మరియు దేవపర్ కు చెందిన 20 మంది విశ్వాసులు పాల్గొన్నారు. వ్యతిరేకత ఉన్నప్పటికీ, విశ్వాసులు చిన్న సమూహాలలో నమ్మకంగా ప్రార్థన చేస్తూనే ఉన్నారు.

మహసోన్ గ్రామానికి చెందిన సంగీత సురక్షిత ప్రసవం కొరకు. నిరంతర రక్తస్రావం నుండి మాధురి అవ్రేష్‌కు స్వస్థత కొరకు. ముంబైలో నివసించే తెనువాకు చెందిన అనితకు దురాత్మ ప్రభావం నుండి విడుదల కొరకు. మతపరమైన సమస్యలను పరిష్కరించడానికి బస్తీలో అధికార పార్టీ నియమించిన 11 మంది సభ్యుల బృందం ప్రభువు యొక్క సార్వభౌమ అధికారం కింద ఉండాలని.

## గోండా బాయ్స్ హాస్టల్

### ఓంప్రకాష్ గుప్తా & తుంపా చౌదరి

నట్ కమ్యూనిటీ నుండి చాలా మంది వ్యక్తులు ప్రభువుకు దగ్గరై విశ్వాసంలోకి వచ్చారు. కొందరు తమ బంధువులను కూడా విశ్వాసుల సహవాసంలోకి తీసుకువచ్చారు. దేవుడు తన దయ ద్వారా, మా సిబ్బంది కుటుంబాలను మరియు మా హాస్టల్‌లోని పిల్లలను హాని మరియు అనారోగ్యం నుండి రక్షించాడు. ప్రమోషనల్ సెక్రటరీతో కలిసి, పనికి ఆర్థిక సహాయం చేస్తామని ప్రతిజ్ఞ చేసిన అనేక మంది చర్చి నాయకులు మరియు కుటుంబాలను కలవడం ద్వారా మేము ప్రమోషనల్ పరిచర్యకు పునాది వేసాము. సువార్త విన్న చాలామంది క్రీస్తుపై విశ్వాస ప్రయాణాన్ని ప్రారంభిస్తారుబీ అయితే, సవాలుతో కూడిన పరిస్థితుల కారణంగా, కొందరు రహస్య విశ్వాసులుగా కొనసాగుతున్నారు.

గోండాలో కొనసాగుతున్న భూ వివాదం కోసం. న్యాయమూర్తి కేసును సమర్థనీయం కాదని కొట్టివేసినప్పటికీ, మా న్యాయవాది రీకాల్ విచారణ కోసం దాఖలు చేశారు, కానీ ఇంకా తేదీని నిర్ణయించలేదు. ఈ విషయంలో ప్రభువు చిత్తం గెలవాలని ప్రార్థించండి. అలాగే, నట్ కమ్యూనిటీ నుండి కొన్ని కుటుంబాలు విశ్వాసంలోకి వచ్చిన 6-7 గ్రామాలలో క్రమంగా మిషనరీల పరిచర్య కొరకు. ఈ కమ్యూనిటీ ప్రజలు ఆధ్యాత్మికంగా ఎదగడానికి మరియు ధైర్యంగా హింసను ఎదుర్కోవడానికి. రాబోయే రోజుల్లో ప్రార్థన ద్వారా మరియు మిషనరీలు మరియు పిల్లలను స్పాన్సర్ చేయడం ద్వారా ఎఫ్ఎంపిబి పరిచర్యకు మద్దతు ఇవ్వగలుగునట్లు. మూత్రపిండాలు మరియు నరాల సంబంధిత సమస్యలతో బాధపడుతూ ప్రస్తుతం సిఎంసి వెల్లూరులో చికిత్స పొందుతున్న మా మిషనరీ భార్య తుంపా స్వస్థత కొరకు.

# 10 నవంబర్
సోమవారం

## భర్తన

### రాజన్ ఎస్ & జెబమలర్ ఎస్

జరిగిన యువజన సమావేశంలో 21 మంది యువకులు పాల్గొన్నారు. బైబిలు అధ్యయన బృందాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతున్నాయి. జరిగిన లేఖన క్విజ్‌లో ఇరవై మంది వ్యక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. శైలేంద్ర కుమార్ నోటి క్యాన్సర్ నుండి స్వస్థత పొందాడు. గత రెండు సంవత్సరాలుగా దుష్టాత్మచే హింసించబడిన దేవకాంత్ ప్రార్థన ద్వారా విముక్తిని పొందాడు.

వెగ్నా మరియు పైసోలిలలోని చర్చిలలో ఆరాధనను తిరిగి ప్రారంభించునట్లు. సువిరాం భార్య, బాల్సింగ్ మరియు అతని కుమార్తె జాన్వి దుష్టశక్తుల బానిసత్వం నుండి విముక్తి చేయబడడానికి. మమతకు సంతానం కొరకు. నిద్రలేమితో బాధపడుతున్న బాబురాం విముక్తి కోసం మరియు విజయ్ సింగ్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని.

## ఝిన్‌ఝూక్

### పంసోన్‌చిన్ & లన్‌చింగ్ ఎన్

ఎటువంటి వ్యతిరేకత లేకుండా కొత్త గ్రామంలో సువార్త కోసం ద్వారాలు తెరవబడినందుకు. పడవల్ చర్చి తిరిగి తెరవబడి ఆరాధన సేవలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. పోల నగర చర్చిలో మహిళల ఆధ్యాత్మిక శిక్షణ విజయవంతంగా నిర్వహించబడింది. క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకించే వారి నుండి దేవుడు మన మిషనరీలు మరియు స్థానిక సువార్తికులకు రక్షణను బట్టి.

పదవల్ చర్చి నిర్వహణ మరియు మరమ్మత్తులకు అవసరమైన వనరులను ప్రభువు అందించాలని. రూరా చర్చికి విద్యుత్ కనెక్షన్ కొరకు. గర్భాశయ ఆపరేషన్ అనంతరం రక్తస్రావంతో బాధపడుతున్న రాజేష్ బాబు భార్య ఆశా స్వస్థత కోసం. ద్విచక్ర వాహనం నుండి పడిపోవడంతో నొప్పి మరియు నడవలేని స్థితిలో ఉన్న స్థానిక సువార్తికుడు సంతోష్ భార్య పూర్తిగా కోలుకోవాలని.

## రానియా

### అనిల్ కుమార్ & కవిత

వైరల్ జ్వరం బారిన పడిన గులాబ్ కుటుంబం ప్రార్థనకు ప్రతిస్పందనగా పూర్తిగా కోలుకుంది. దయా కుటుంబం ఒక సంవత్సరం తర్వాత తిరిగి వచ్చి చర్చి సేవకు హాజరవుతుంది. గతంలో మా మిషనరీని చంపుతానని బెదిరించిన దిలీప్, ఇప్పుడు పశ్చాత్తాపపడి క్షమాపణ కోరుతూ చర్చికి వచ్చాడు.

సుమిత్ర, సునీత మరియు రీనా దుష్టశక్తుల ఆక్రమణ నుండి విముక్తి కోసం. ఇంట్లో కొనసాగుతున్న అనారోగ్యం కారణంగా నిరుత్సాహపడుతున్న ఊర్మిళ కుటుంబ సభ్యుల విశ్వాసాన్ని ప్రభువు బలోపేతం చేయాలని. హెర్నం కుటుంబం చర్చి సేవలలో హృదయపూర్వకంగా పాల్గొనాలని. ఇటీవల క్రీస్తు యేసుపై విశ్వాసం ఉంచడం ప్రారంభించిన పాయల్ కుటుంబం యొక్క రక్షణ కోసం.

# 11 నవంబర్
మంగళవారం

### పుట్టిన రోజు

శ్రీమతి ప్రేమలత సురేష్ మాల్యో, శ్రీమతి జాయ్ బెల్లా
ఇవాంజిలిన్ సునీల్, శ్రీమతి ఏంజెల్ రాజ్ ఆల్బర్ట్

## సికంద్రా

### పచియా భాయ్ & సవితాబెన్

అలియాపూర్ గ్రామంలో రాత్రి సమావేశం విజయవంతంగా నిర్వహించినందుకు, మూడు గ్రామాల్లో మహిళా సమావేశాలు; కురడై మరియు నినోహర గ్రామాల్లో విశ్వాసుల సమావేశాలు; సికంద్రా మరియు పాలక్రామో గ్రామాల్లో జరిగిన ఆరాధన సేవలకు చాలా మంది కొత్తవారు హాజరయ్యారు. సువార్త వినడానికి ఆసక్తి చూపిస్తున్న పూజ, లక్ష్మి మరియు శాంతి కుటుంబాలను బట్టి. కాజల్ అనారోగ్యం నుండి స్వస్థత పొందింది.

రాజేష్, రామనాథ, పూనమ్ కుటుంబాల రక్షణ కోసం. నినోహర, కోజాపుల్ మరియు సికారియా గ్రామాలలోని విశ్వాసులు ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదగడానికి. రియా మరియు రాగవి వివాహాలు త్వరగా జరగడానికి. రాబోయే రాత్రి సమావేశాలు, సువార్త సమావేశాలు మరియు విశ్వాసుల శిక్షణా కార్యక్రమాలు సజావుగా నిర్వహించబడటానికి మరియు శాశ్వత ఫలాలను ఇవ్వడానికి.

## జలౌన్

### గవిత్ రాకేష్ రతిలాల్ &
### రేష్మా మారుతి

కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు కారేకలం గ్రామ పూజారి కూడా సువార్తను శ్రద్ధగా విన్నాడు. అసగి దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాడు. ఉమేష్ మరియు మునేష్ వారి వారి వ్యాధుల నుండి స్వస్థత పొందారు. దేవుని సహాయంతో విశ్వాసుల శిబిరం మరియు అన్వేషకుల శిబిరం రెండూ నాలుగు ప్రదేశాలలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

గత నాలుగు సంవత్సరాలుగా సంతానం కొరకు హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్న హేమలత కొరకు. గత పదిహేను సంవత్సరాలుగా ప్రభువును వెతుకుతున్న దినేష్ కోసం. గుండె జబ్బు నుండి రాంబహదూర్, కాలేయ సంబంధిత వ్యాధి నుండి కుట్టి, పిత్తాశయ రాళ్ల నుండి నేహా మరియు క్యాన్సర్ నుండి ప్రీతి స్వస్థత కోసం. గునియాబారా, తుసేబారా మరియు జగంపూర్ గ్రామాలలో సువార్త ప్రకటనకు ద్వారాలు తెరువబడునట్లు.

**12 నవంబర్**

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*

పి. శంకర్

## ఖైరంగంజ్

### స్టీఫెన్ హన్స్‌డా & సుబాసిని ముర్ము

సువార్త కొరకు జైలు శిక్ష అనుభవించిన విజయ్‌సింగ్ మూడు నెలల తర్వాత విడుదల య్యాడు. ప్రార్థనల ఫలితంగా 115 రోజుల జైలు శిక్ష తర్వాత మహావీర్‌కు బెయిల్ లభించింది. మన విశ్వాసి కుమార్తె ఆషా టైఫాయిడ్ నుండి స్వస్థత పొందింది. ప్రార్థనకు ప్రతిస్పందనగా దుష్టాత్మ అణచివేతకు గురైన మన విశ్వాసి భార్య పూర్తిగా విడుదలైంది.

క్రైస్తవ విశ్వాసానికి వ్యతిరేకంగా పెరుగుతున్న హింసను ఎదుర్కొంటూ ప్రభువు విశ్వాసుల ను బలపరచి ఆదుకొనునట్లు. మూడు నెలలకు పైగా తమ విశ్వాసం కారణంగా జైలులో ఉన్న విశ్వాసులైన ధరంవీర్ మరియు సర్వన్ సింగ్‌లకు బెయిల్ మంజూరు చేయాలని. ఈ సమయంలో వారి కుటుంబాలు దేవుని ఏర్పాటును అనుభవించాలని మరియు ఆయన సన్నిధి ద్వారా ఓదార్పు పొందాలని.

# మధ్యప్రదేశ్

## గుణ

### సతీష్ టి & షర్మిల ఎ

పిల్లలు లేనందున భర్త కుటుంబంచే ఎగతాళి చేయబడిన సీమ కోసం విశ్వాసులు ప్రార్థించగా ప్రస్తుతం ఆమె గర్భవతిగా ఉన్నది. శరీరంలో తీవ్రమైన వాపుతో బాధపడుతున్న రమాబాయి, ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది. నిష్పాయి మంత్ర విద్యల బానిసత్వం నుండి విముక్తి పొందింది. జ్వరం మరియు కాలులో వాపుతో బాధపడుతున్న మన స్థానిక సువార్తికుడి కుమార్తెను ప్రభువు స్వస్థపరిచాడు. చర్చి సేవలకు హాజరవుతూ ప్రభువును వెంబడిస్తున్న లీమా బాయి.

విశ్వాసులను వ్యతిరేకించే మరియు అడ్డుకునే గ్రామ మాంత్రికుల పశ్చాత్తాపం కోసం. కమలా బాయి కడుపు వాపు నుండి, రాధాబాయి క్షయ వ్యాధి నుండి మరియు 9 సం॥రాల నితేష్ తలలో కణితి నుండి స్వస్థత కోసం. కాళ్ళ నొప్పితో బాధపడుతూ నడవలేని స్వచ్ఛంద సేవకుడు కుమార్తె ప్రియ కోసం. తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్న మన మిషనరీ సతీష్ కొరకు. మూర్ఛ మరియు గుండె సంబంధిత సమస్యతో పోరాడుతున్న అతని భార్య షర్మిల వైద్యం పొందడానికి. బిలాలా ప్రజా సమూహంలో సువార్తకు తలుపులు తెరిచి ఉండటం కోసం. ఇకోడియా గ్రామంలో ఆరాధన సేవలను అంతరాయం కలిగించడానికి ప్రయత్నిస్తున్న లక్ష్మణ్, సిన్లాల్ మరియు పురా పశ్చాత్తాపం కోసం.

# 13 నవంబర్
గురువారం

**పుట్టిన రోజు**
అనీల్ భాయ్ గన్విట్

## ధర్
### సంతు మరాండీ & రాఖీ మర్డి

మన విశ్వాసుల పొలాల్లో సమృద్ధిగా పంట పండినందుకు. కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. నిరంతర ప్రార్థన మరియు విజయవంతమైన శస్త్రచికిత్స ద్వారా కాలేయ వ్యాధితో బాధపడుతున్న కాళి పూర్తి స్వస్థత పొందారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందుతున్న అంటువ్యాధి నుండి మా స్థానిక సువార్తికుడి కుటుంబం, తోటి విశ్వాసుల కుటుంబాలు అనుభవించిన స్వస్థతను బట్టి.

సువార్త పట్ల ఆసక్తిని కనబరుస్తున్న కైలాష్ ఠాకూర్, రాంసింగ్ ఠాకూర్ రక్షణ కోసం. గత ఎనిమిది నెలలుగా గొంతు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న జితెన్ స్వస్థత పొందాలని. చౌహాన్ తండ్రి యేసుక్రీస్తును ప్రేమతో హత్తుకోవాలని. కొత్త విశ్వాసులు తమ సాక్ష్యాలను ప్రతిబింబించే జీవితాలను గడపాలని, ఇతరులను ప్రభువు వైపు నడిపించాలని. రాబోయే జీప్ టీం మినిస్ట్రీ, జీసస్ ఫిల్మ్ మినిస్ట్రీ మరియు సీకర్స్ క్యాంప్ ఫలవంతమైనవిగా ఉండాలని.

## దబ్రా
### సతికాంత పరిచా & సాగరిక ప్రధాన్

విషపూరిత పాము కాటుకు గురైనప్పటికీ క్షేమంగా ఉన్న విశ్వాసి అరవింద్ మరియు అతని భార్యకు ప్రభువు కాపుదలను బట్టి. ప్రసవ సమస్యలు ఉన్నప్పటికీ హసీనా సురక్షితంగా ప్రసవం జరిగింది. రోడ్డు ప్రమాదంలో బాబు సింగ్ మరియు అతని కొడుకు ప్రభువు కృపలో రక్షించబడ్డారు. చాలా నెలల తర్వాత, కిట్కండ గ్రామంలో ఆరాధన సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. వ్యతిరేకత ఉన్నప్పటికీ, ప్రభువు చర్చి సేవలను అంతరాయం లేకుండా కొనసాగిస్తున్నందుకు.

మా జీప్ టీం పరిచర్యలో చేరడానికి నిబద్ధత కలిగిన మరియు సమర్థుడైన డ్రైవర్ కోసం. పెరుగుతున్న హింసల మధ్య మన విశ్వాసులు వారి విశ్వాసంలో దృఢంగా ఉండటానికి ప్రభువు బలపరచడం కోసం. నాన్సీ టైఫాయిడ్ నుండి స్వస్థత పొందడం కోసం. విశ్వాసి సురేష్ ఆర్థిక అప్పుల నుండి విముక్తి పొందడం కోసం. ఆకాష్ మరియు నిఖిల్ ధూమపాన వ్యసనం నుండి విముక్తి పొందడం కోసం. దీర్ఘకాలిక వెన్నునొప్పితో బాధపడుతున్న మా మిషనరీ స్వస్థత కోసం. మిషనరీ కుమార్తెలు ఆశా మరియు ఆరాధన దేవుని ఏర్పాటు మరియు కృపతో బోర్డింగ్ సౌకర్యంతో తమ విద్యను కొనసాగించడం కోసం.

# 14 నవంబర్
శుక్రవారం

**పుట్టిన రోజు**

రంజిత్ జేమ్స్, సి.హెచ్. జాన్, శ్రీమతి జెలిన్ శంకర్, మహేశ్వరి రెబక్కా వల్వీ దీనా ధన

## ఉదయ్‌నగర్

సిహోర్ జిల్లాలోని ఇచ్చావర్‌లో మిషన్ ఫీల్డ్ కోసం కొత్త సబ్‌స్టేషన్ స్థాపించబడింది. బాగ్లి మిషన్ ఫీల్డ్‌లో హింసల మధ్య విశ్వాసులపై ప్రభువు రక్షణను బట్టి. ఇప్పటివరకు, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో, ప్రభువు మమ్ముల్ని 10 మిషన్ ఫీల్డ్‌లు, 22 సంఘాలు మరియు 24 స్థానిక సువార్తికులతో ఆశీర్వదించాడు. సువార్త కొరకు 88 రోజులు జైలు శిక్షలో, ప్రభువు మన విశ్వాసులను శక్తివంతంగా ఉపయోగించుకున్నాడు.

వెనుకబడిన విశ్వాసుల పునరుజ్జీవనం కోసం, వారు పశ్చాత్తాపపడి హృదయపూర్వకంగా ప్రభువు వైపు తిరిగి రావాలని. కష్ట సమయాల్లో విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి చర్చి పెద్దలను ప్రభువు బలపరచాలని. తప్పుడు ఆరోపణల కారణంగా న్యాయ విచారణలను ఎదుర్కొంటున్న మన స్థానిక సువార్తికులు – దీపక్, దినేష్, హరి, జీవన్, జెగరం బాబా, హర్జున్, సచిన్, మైదా కిరణ్ మరియు మంజు కొరకు. బిలాలా, గోండ్ మరియు బరేలా ప్రజా సమూహాలలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కోసం. మతమార్పిడి నిరోధక చట్టాల ముసుగులో క్రైస్తవులను అణచివేయడాన్ని ప్రభువు నిరోధించాలని. నాయకులపై ప్రభువు తన సార్వభౌమాధికారం కొరకు.

## పల్

### మహేంద్రన్ ఎ & పుష్పం

మెథిఖేడి గ్రామానికి చెందిన రింగు అనే మహిళ పాము కాటుకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోగా, విశ్వాసి ధరియా దేవుడిని ప్రార్థించగా ఆమె పూర్తిగా స్వస్థత పొందింది. 10 సంవత్సరాలుగా మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న కనిష్క మరియు తరచుగా ముక్కు నుండి రక్తం కారుతున్న సరిస్నకు స్వస్థతను బట్టి. ముగ్గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. స్త్రీ జననేంద్రియ సమస్య నుండి శ్రుతిమాయిని స్వస్థపరిచినందుకు. సులేబ్డి గ్రామంలో నిర్వహించిన ఆధ్యాత్మిక శిబిరానికి 36 మంది విశ్వాసులు హాజరయ్యారు.

మానసికరుగ్మతతో బాధపడుతున్న పాట్లీబాయి స్వస్థత కోసం. క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్న బలిరాం, రాధ మరియు గిటారి బాయి ఆధ్యాత్మిక జీవితంలో బలంగా ఉండటానికి. పుట్టిన మూడు రోజులు తర్వాత తమ బిడ్డను కోల్పోయినందుకు దుఃఖిస్తున్న నిర్మలా కైలాష్ కుటుంబ ఆదరణ కొరకు. అనారోగ్యంతో మంచం పట్టిన జమాల్‌బాయి కోసం. యువత, పిల్లలు మరియు పెద్దల సమావేశాలతో సహా అక్టోబర్‌లో జరగబోయే ప్రత్యేక సమావేశాల కోసం.

**15 నవంబర్**
శనివారం

**పుట్టిన రోజు**
శ్రీమతి వసావ సవితాబెన్ పచ్చియాభాయ్

# అస్సాం

## గోగముఖ్ / ధాఖువాకన

### డెన్సింగ్ జాస్మిన్ కవిత

11వ తరగతికి చెందిన సమోని పక్షవాతం నుండి ప్రార్థన ద్వారా పొందిన స్వస్థతను బట్టి. ఒయిపులి తీవ్రమైన తలనొప్పి మరియు తక్కువ రక్తపోటు నుండి, డిష్కు మూత్రపిండాల వ్యాధి నుండి, జాన్మోని కాలేయం మరియు శ్వాస సమస్యల నుండి, డిప్తియోనా నోరా కడుపు సమస్యలు మరియు మూర్ఛ నుండి పొందిన స్వస్థతలను బట్టి. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించిన వ్యక్తులను బట్టి. ప్రభువు మన మిషనరీ కుమార్తె షీలాను మంచి ఆరోగ్యం మరియు సానుకూల వైద్య నివేదికలతో ఆశీర్వదించాడు. ప్రణాళిక చేయబడిన అన్ని పరిచర్య కార్యకలాపాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా జరిగాయి.

ఈ ప్రాంతంలో ప్రబలంగా ఉన్న వ్యతిరేకత తొలగిపోవునట్లు. మూత్రపిండాల్లో రాళ్ల నుండి మార్కథింగ్ సెండె, కామెర్లు మరియు కాలేయ సంబంధిత సమస్యల కారణంగా ఆసుపత్రిలో చేరిన మేరీ పెగు స్వస్థత కోసం. డోర్జ్, బోగం, ఓప్గురి, ధరోంగ్, దేగరగుర మరియు ఉరియమ్గురి గ్రామాలలో సువార్త ప్రకటన కోసం. గత మూడు సంవత్సరాలుగా చికిత్సకు స్పందించని మరియు అసహ్యకరమైన వాసనను వెదజల్లుతున్న తీవ్రమైన చర్మ సమస్యతో బాధపడుతున్న దేబన్ బయాంగ్ యొక్క అద్భుతమైన స్వస్థత కోసం. రేష్మి బిడ్డ రుమాటిజం నుండి స్వస్థత పొందాలని. ఆమె భర్త కుటుంబ సభ్యులు కూడా ఇలాంటి లక్షణాలతో బాధపడుతున్నారు. ఈ మొత్తం కుటుంబం బలహీనత మరియు ఏదైనా తరతరాల శాపం యొక్క బానిసత్వం నుండి విముక్తి పొందాలని ప్రార్థించండి.

## ధేమాజీ

### ప్రవీణ్ దాస్ & మార్గరెట్ సింగ్

మూడు గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు ఆరు గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది. లుడాసుట్ గ్రామంలో జరిగిన విశ్వాసుల శిబిరంలో విశ్వాసులు ఆనందంగా పాల్గొని ఆధ్యాత్మిక ఆశీర్వాదాలను పొందారు. రెండు గ్రామాలలో నిర్వహించిన ఔట్రీచ్ పరిచర్యలో ఆసక్తిగా పాల్గొని, సువార్త ప్రకటనకు చురుకుగా దోహదపడ్డారు.

నిబద్ధత కలిగిన వారు పరిచర్యలో సహకారులుగా లేపబడటం కోసం. తప్పిపోయిన వ్యక్తుల సమూహం యొక్క కుటుంబాలు క్రీస్తు యేసుపై విశ్వాసం పొందడం కోసం. నడవలేని 11 ఏళ్ల జోక్లా స్వస్థత కోసం. రెండు కాళ్ళలో వాపుతో బాధపడుతున్న మేనా మిలి కోసం. నిరాశ కారణంగా నిద్రలేమితో పోరాడుతున్న కోమల్ బాంగ్కిన్ కోసం.

## 16 నవంబర్
ఆదివారం

**పుట్టిన రోజు**
అబ్రహాం థామస్

# బీహార్

## తూర్పు గంగా ప్రాంతం

### బాబు పుష్పరాజ్ & రాచెల్ జాయిస్

కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు కొంతమంది ప్రభువునంగీకరించారు. చికిత్స పొందుతున్న సృష్టి కుమార్ ఆరోగ్యాన్ని దేవుడు మెరుగుపరిచాడు. ప్రార్థన ద్వారా 10 సంవత్సరాల తర్వాత రేణు దేవి తన భర్తతో కలిసి జీవించునట్లు సమస్తాన్ని చక్కబరిచాడు. సుఖ్న కుమార్‌ను దురాత్మ ప్రభావం నుండి దేవుడు విడిపించాడు. రవిశంకర్ పోలీసు శాఖలో ఉద్యోగం పొందడానికి దేవుడు సహాయం చేశాడు.

మధుబని గ్రామంలో వ్యతిరేకతను ఎదుర్కొంటున్న విశ్వాసులను దేవుడు బలపరచాలని. శివనగర్‌లోని విశ్వాసులను తప్పుడు బోధల నుండి దేవుడు రక్షించునట్లు. దారేన్నాడ మరియు డెల్‌చంద్‌సాడ అనారోగ్యం నుండి కోలుకోవాలని. స్వచ్ఛంద సేవకులు సుమేర్ కుమార్ మరియు పప్పు రిషి దేవ్ ఉత్సాహంతో తమ పరిచర్యను కొనసాగించాలని. కాజోల్ గ్రామంలో ఫాలోఅప్ పరిచర్య కోసం, తమువా గ్రామంలో వ్యతిరేకత తొలగిపోయి ప్రజలు సువార్త పట్ల ఆసక్తి చూపునట్లు.

# జార్ఖండ్

## జామా

### మున్నా మొహెందియార్ & సుమితా దాస్

కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు దేవుని పనికి అద్భుతమైన సాక్ష్యంగా, కొద్దిమంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా స్వీకరించారు. విశ్వాసులు, చర్చి పెద్దలు మరియు యువ శిబిరాలు అర్థవంతంగా మరియు ఫలభరితంగా నిర్వహించబడ్డాయి. మన మిషనరీలు మరియు స్థానిక సువార్తికుల పై దేవుని రక్షణ హస్తం స్పష్టంగా ఉన్నందున ప్రమాదాలు మరియు అనారోగ్యాల నుండి కాపాడబడుతున్నారు.

మా నివాస గృహాల్లోని పిల్లల తల్లిదండ్రులు సువార్త ప్రచార పరిచర్యలో చురుకుగా పాల్గొనాలనే లోతైన కోరికను పెంపొందించుకోవాలని. క్రైస్తవ యువత క్రీస్తు స్వభావాన్ని మరియు ప్రేమను ప్రతిబింబించే జీవితాలను గడపాలని. మూర్ఛ, పక్షవాతం, క్షయ మరియు నిరాశతో బాధపడుతున్న మన విశ్వాసులకు స్వస్థత మరియు ఓదార్పు కోసం. మెదడులో రక్తం గడ్డకట్టడంతో పోరాడుతున్న మా మిషనరీ సోదరుడు మున్నాబాయికి పూర్తి స్వస్థత కోసం.

## 17 నవంబర్
సోమవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి హేమలత అబ్రహాం

## పథర్గామ
### క్రిషన్ కుమార్ & శాంతి లాల్

15 రోజులుగా మాట్లాడే సామర్థ్యాన్ని కోల్పోయిన చోటు రవిదాస్ ప్రార్థన ద్వారా అద్భుతంగా తన మాటను తిరిగి పొందాడు. సంతో దేవి దురాత్మ ప్రభావం నుండి విముక్తిని అనుభవించింది. కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు చాలామంది విశ్వాసులు ప్రభువు పని పట్ల లోతైన నిబద్ధతను ప్రదర్శిస్తూ, బహిరంగ పరిచర్యలో చురుకుగా మరియు ఆసక్తిగా పాల్గొంటున్నారు.

సుష్మా దేవి మరియు లక్ష్మీ దేవి సురక్షితమైన ప్రసవం కోసం. మూత్రపిండాల సంబంధిత అనారోగ్యం కారణంగా కడుపు వాపుతో బాధపడుతున్న ఆ ఐదేళ్ల మనీష్ పూర్తి స్వస్థత కొరకు. పరిచర్యలో స్థానిక సువార్తికులు మరియు స్వచ్ఛంద సేవకులను లేవనెత్తాలని. వైరల్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న అభిషేక్, జితేంద్ర, రవిదాస్, సురేంద్ర రవిదాస్ మరియు మోతీలాల్ స్వస్థత కోసం.

## బర్వార్వా
### మల్లా విద్యాసాగర్ & దీపికా రాణి

పార్థ మాల్ క్రీస్తు యేసును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాడు. మాల్ సమాజం నివసించే రాణిపూర్ మరియు సింధుపూర్ ప్రాంతాలలో ఆరాధన బృందాలు రూపుదిద్దుకోవడం ప్రారంభించాయి. మూడు గ్రామాలలో పిల్లల కోసం బైబిల్ తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించబడుతున్నాయి. విశ్వాసులైన సింధు రవిదాస్, శాంతి దేవి, కాంచన్ దేవి మరియు తులారి రోడ్డు ప్రమాదాల నుండి రక్షింపబడ్డారు.

క్యాన్సర్‌తో పోరాడుతున్న మన కొత్త విశ్వాసి పార్థ మాల్ స్వస్థత మరియు ప్రభువు పునరుద్ధరణ శక్తిని అనుభవించాలని. ప్రభుత్వం కేటాయించిన ఉచిత గృహనిర్మాణాన్ని బేబీ కుమారి, మానే కుమారి మరియు ప్రమీల పొందుకునేటట్లు. లక్ష్మీ దేవి అతికారి, కమలి, పాయల్ మరియు కాంగి క్రయా సురక్షితమైన ప్రసవం కొరకు. నారాయణన్ మాల్‌కు తగిన జీవిత భాగస్వామి కొరకు. చర్చి పెద్ద మరియు తన క్రైస్తవ విశ్వాసం కారణంగా తన గ్రామంలో వ్యతిరేకతను ఎదుర్కొంటున్న కోబన్ మాల్‌కు రక్షణ మరియు బలం కోసం.

**18 నవంబర్**
మంగళవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి జాకులిన్ బెంజమిన్, త్సాంగ్పే సంఘటం

## చందోపని

### జ్ఞానపండితన్ & శాంతి

మోహన్ రాయ్ మరియు మా కొత్త విశ్వాసి సేమా దేబి కుమార్తె కరీనా కుమారి టైఫాయిడ్ నుండి స్వస్థత పొందారు. సిక్రా గ్రామానికి చెందిన సిల్వాల్ రాయ్ సువార్తను శ్రద్ధగా వింటున్నాడు. ఆరు గ్రామాలలో రాత్రి సమావేశాలు జరిగాయి మరియు అనేక ప్రాంతాలలో ఔట్రీచ్ పరిచర్య క్రమం తప్పకుండా కొనసాగుతోంది. మాల్ బహతియా ప్రజా సమూహంలో మా మిషనరీ ద్వారా ప్రభువు శక్తివంతంగా అనేకుల ను కదలిస్తున్నాడు.

బాజ్కొండ గ్రామంలోని యువత వ్యతిరేకత నుండి వైదొలగాలని మరియు ఆదివారం ఆరాధనకు కొత్త విశ్వాసులను ఇకపై అడ్డుకోకుండునట్లు. బంధన్ బహోలీ, సిక్డా, హరిపూర్, కరంపురా, జిక్పూర్ మరియు ఉదయ్ గ్రామాలలో సువార్త వింటున్న వారి రక్షణ కొరకు. బిరంజై, కోరి దేబి మరియు కిరెన్ దేబి తమ విశ్వాసాన్ని ధైర్యంగా బహిరంగంగా ఒప్పుకోడానికి, వారు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించడానికి. మన కొత్త విశ్వాసి ప్రేమ్ జై మంచి ఉద్యోగంతో ఆశీర్వదించబడి, క్రీస్తు వెలుగు మరియు ప్రేమను ప్రతిబింబించే జీవితాన్ని గడపాలని.

## మొహుల్పహాడి

### హమూయేల్ లిమ్మా & రితాంజలి కర్దా

చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికులకు శిక్షణ విజయవంతంగా నిర్వహించబడింది. నాభిలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న శిశువు సునీత్ ధౌహరి కోసం ప్రార్థన చేయుడానికి మా మిషనరీని పిలిచినప్పుడు, ఆ బిడ్డ స్వస్థత పొందింది. సోల్బోనా చర్చిలో గతంలో వ్యతిరేకత కారణంగా నిలిపివేయబడిన ఒక చిన్న ప్రార్థన కూడిక ఇప్పుడు పునప్రారంభించబడింది. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న బసుదేవ్ త్వరగా కోల ుకునేటట్లు. రెండు ప్రదేశాలలో జరిగిన మహిళా సమావేశాలలో చాలామంది మహిళలు పాల్గొని ఆశీర్వదించబడ్డారు.

తీవ్రమైన నిరాశతో బాధపడుతున్న మంగళ దేవ్‌హరి ఆదరణ కొరకు. మానసికరుగ్మతతో బాధపడుతున్న రేష్మి కుమారి స్వస్థత కొరకు. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న యాకుబ్ దేవ్‌హరి స్వస్థత కోసం. సప్పాడియా గ్రామంలోని ఏకైక విశ్వాసి సోనియా ధౌహరి నిరంతర కడుపు నొప్పి నుండి స్వస్థత పొందాలని మరియు కార్తీక్ ధౌహరి మూత్రపిండాల సంబంధిత అనారోగ్యం నుండి పూర్తిగా కోలుకోవాలని.

**19 నవంబర్**

ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

### పుట్టిన రోజు

శ్రీమతి ఎలిజబెత్ సోర్న దుర్లైరాజ్,
శ్రీమతి బసంతి బాసుదేవ్ మాల్టో

## నగర్ ఉంటారి

### బిపిన్ బిహారీ & ఝురానా పరిచా

అల్కార్, తుల్సితామర్ గ్రామాలలో చర్చి నిర్మాణం ప్రారంభమైంది మరియు విశ్వాసులు ఎంతో ఉత్సాహంతో సహకరిస్తున్నారు. తుల్సితామర్‌లో విశ్వాసులు ఉపవాసం ఉండి ప్రార్థన చేసినప్పుడు దుష్టాత్మచే హింసించబడి తినలేక, నిద్రపోలేక పోయిన బికాస్ కాసి అద్భుతమైన విమోచనను అనుభవించాడు. 100 మందికి పైగా పిల్లలు ప్రత్యేక పిల్లల సమావేశంలో పాల్గొని దేవుని వాక్యం ద్వారా ఆశీర్వదించబడ్డారు.

సువార్తను విశ్వసించిన బికాస్ కాసి కుటుంబం యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ఒప్పుకోవడానికి. ఉత్తరప్రదేశ్ మరియు జార్ఖండ్ సరిహద్దులో ఉన్న నాగర్ ఉందరిలోని మిషన్ ఫీల్డ్‌లో పెరుగుతున్న వ్యతిరేకత నడుమ మన విశ్వాసులు మరియు మిషనరీలపై దేవుని రక్షణ కోసం. మా హోం లోని పిల్లలు దైవిక జ్ఞానం మరియు మంచి ఆరోగ్యంతో ఆశీర్వదించబడాలని. రాబోయే అన్ని పరిచర్య ప్రణాళికలు మరియు కార్యక్రమాలు ఫలభరితంగా జరుగునట్లు.

# పశ్చిమ బెంగాల్

## బాలూర్ఘాట్

### దీపరత్న & మిథేష్

రెండు గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. చర్చి పెద్దల కోసం రెండు రోజుల శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. తరపాడ గ్రామంలో జరిగిన సంపూర్ణ రాత్రి ప్రార్థన సమయంలో మిండి హెంబ్రోమ్ ఇద్దరు కుమార్తెలు దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందారు. డాన్పి గ్రామంలో జరిగిన ఇలాంటి సమావేశంలో, శివలాల్ ముర్ము భయం నుండి విముక్తి పొందారు. జాద్రై గ్రామంలో డోలా సోరెన్ కూడా ప్రార్థన ద్వారా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందారు. దాదాపు 15 సంవత్సరాలుగా మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న బబ్లు హన్స్‌డా శస్త్రచికిత్స ద్వారా స్వస్థతను అనుభవించారు.

పడల్‌పూర్, డాంగి, దడుగిడోలా, తరజ్‌పూర్ మరియు పాలిదంగ గ్రామాలలో ఆరాధన సమూహాలను స్థాపించే ప్రయత్నాలపై దేవుని ఆశీర్వాదం కోసం. మన చర్చి పెద్దలు, విశ్వాసులు ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదగడానికి మరియు పరిచర్యలో చురుకుగా పాల్గొనడానికి. బాజీ హన్స్‌డా మరియు బిసు కిస్కు ఆరాధన సేవలలో ఉత్సాహంగా పాల్గొనడానికి. సిబు సోరెన్, బోర్క్నా ముర్ము, బోలిల్ ముర్ము, బగత్ హన్స్‌డా, నయన్ టుడు, బుడాన్ టుడు కుటుంబాలు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించునట్లు.

## 20 నవంబర్
గురువారం

### తపన్

#### హరమోహన్ ప్రభుదాస్ నాయక్ & కుమారి సుసమా పానీ

యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్న వారిని బట్టి. వెనుకబడిన విశ్వాసియైన సునీల్ ముర్ము పశ్చాత్తాపపడి చర్చి సహవాసంలోకి తిరిగి వచ్చాడు. క్రీస్తుపై తన విశ్వాసాన్ని ప్రకటించిన సోబన్ ముర్ము మానసికరుగ్మత నుండి విముక్తి పొందాడు. సలాబారి మూత్రపిండాల్లో రాళ్ల నుండి పూర్తి స్వస్థతను అనుభవించాడు.

ఆదివారం ఆరాధన సేవలు జరిగే అన్ని గ్రామాలలో చర్చిల నిర్మాణానికి తగిన భూమిని పొందుకునేటట్లు. కాలేయ వ్యాధితో బాధపడుతున్న అజయ్ కర్మాకర్, క్యాన్సర్‌తో పోరాడుతున్న లోగన్ మార్డి మరియు డయాబెటిస్‌తో బాధపడుతున్న అరోతి ముర్ములకు వైద్యం మరియు సంపూర్ణ స్వస్థత కోసం. చర్చి పెద్దలు దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవడంలో ఎదుగునట్లు తద్వారా సంఘానికి సరైన మార్గంలో నడిపించునట్లు. మన స్థానిక సువార్తికుడు రాజేష్ ముర్ము కుటుంబానికి సంతానం కొరకు. ఏక్తాలా, డాంగ్రాడోలా మరియు టెచి గ్రామాలలో రాత్రిపూట ఆధ్యాత్మిక సమావేశాలను నిర్వహించడానికి అనుమతి కొరకు. ప్రస్తుతం సువార్తను వ్యతిరేకిస్తున్న బబ్లు సోరెన్, సప్తాన్ ముర్ము మరియు ఒకిల్ ముర్ము మారుమనస్సు కొరకు.

## ఛత్తీస్‌ఘర్

### తప్కారా / లుడెగ్ హోం

#### అరుణ్ కుమార్ & సారథి

మహదేవ్‌ముడ చర్చి పునరుద్ధరణ పూర్తయింది మరియు దేవుని కృపతో ఆరాధన సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. కుమాన్నియా గ్రామంలో జరిగిన విశ్వాసుల సమావేశానికి హాజరైన వారు తమ విశ్వాసంలో బలపడ్డారు మరియు ఆధ్యాత్మిక ఆశీర్వాదాన్ని పొందారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమంలో నలభై మంది వ్యక్తులు పాల్గొన్నారు మరియు అది వారికి చాలా ప్రయోజనకరంగా ఉంది. రాధిక దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందింది.

జరగనున్న యువజన మేళాకు హాజరయ్యే యువత యేసుక్రీస్తు యొక్క రక్షణను అనుభవించునట్లు. వివాహమైన 10 సం॥రాల తర్వాత గర్భం దాల్చిన అనురంజన్ భార్య ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన ప్రసవం కొరకు.

# 21 నవంబర్
శుక్రవారం

### పుట్టిన రోజు
శ్రీమతి జెహలిన్ జెమి జయశంకర్,
శ్రీమతి మన్‌ప్రీత్ కౌర్ అయ్యనార

## ఘర్‌ఘోడ
### కింగ్స్లీ ఇసాక్ జాన్సన్ & మీనా ఆర్

కృతజ్ఞతా ప్రార్థన సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. దాదాపు 8 సత్సంగ్‌లు నిర్వహించబడ్డాయి. మిషన్ ఫీల్డ్‌లో నిర్వహించిన ఉపవాస ప్రార్థన సమావేశాలలో చాలా మంది పాల్గొన్నారు. యువత మరియు స్వచ్ఛంద సేవకుల కోసం బైబిల్ అధ్యయన బృందాలు వారి ఆధ్యాత్మిక వృద్ధి కోసం నిర్వహించబడుతున్నాయి. దాదాపు 14-రాత్రి సమావేశాలు జరిగాయి. స్థానిక పేద ప్రజలకు అందించే వైద్య సహాయం ద్వారా సువార్త ప్రకటించబడుతోంది.

తమ్నార్ తాలూకాలో ఎదురవుతున్న హింస మరియు వ్యతిరేకత మధ్య పరిచర్య కొనసాగడానికి ప్రభువు తెరిచిన ద్వారాలను బట్టి. స్వచ్ఛంద సేవకులు మరియు విశ్వాసుల జీవితాల్లో పరిశుద్ధాత్మ శక్తి పనిచేయడానికి మరియు సువార్తను సమర్థవంతంగా పంచుకోవడానికి. ఛత్తీస్‌ఘర్ రాష్ట్రంలో క్రైస్తవ విశ్వాసానికి వ్యతిరేకంగా పెరుగుతున్న హింసాత్మక చర్యలను అరికట్టడానికి ప్రభువు జోక్యం కోసం. రాబోయే అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడాలని.

## ఒడిస్సా
## రిములి
### అరవింత్ కుమార్ & హెలెన్ మరియం

మా మిషనరీలు తమ సెలవుల తర్వాత ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు, మార్గమధ్యలో కొండచరియలు విరిగిపడకుండా ప్రభువు దయతో వారిని రక్షించాడు. మసూరియన్ కుటుంబానికి దేవుడు సంతానాన్ని అనుగ్రహించాడు. బంధువుల ఇంటికి ఆవులను తరలిస్తుండగా, మా విశ్వాసి కార్తీక్ సువార్తను వ్యతిరేకించే వ్యక్తులను ఎదుర్కొన్నాడు మరియు అతని వాహనాన్ని పోలీసులకు అప్పగించారు. ప్రభువు దయ వల్ల, వారం రోజుల పాటు జరిగిన దర్యాప్తు తర్వాత వాహనం కార్తీక్‌కి తిరిగి ఇవ్వబడింది, అతను క్షేమంగా ఉన్నాడు.

తలపై బాధాకరమైన పుండ్లతో బాధపడుతున్న సము ముండా, ఛాతీ నొప్పి మరియు తలతిరుగుడు అనుభవిస్తున్న సునియా ముండా స్వస్థత కోసం. జోహాత్ తీవ్రమైన తలనొప్పి నుండి పూర్తి స్వస్థత పొందాలని. కొత్త మిషన్ ఫీల్డ్‌కు వెళ్లడానికి సిద్ధమవుతున్న మిషనరీ కుటుంబం కోసం, వారు తమ కొత్త నియామకంలో శక్తివంతంగా ఉపయోగించబడాలని మరియు రాబోయే మిషనరీ సజావుగా స్థిరపడి తమ పరిచర్యను సమర్థవంతంగా ప్రారంభించాలని.

# 22 నవంబర్
శనివారం

# గుజరాత్

## ఝూవ్దా- సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్ హోం

### హరి బాబు & పంకజం ఎస్, పొన్ అగస్టిన్ & జాయిస్ శోబన, సతీష్ క్రిస్టీ &జయంతి, తంగ్బియాక్కువాన్

హాస్టల్ పిల్లల కోసం ఒకరోజు రిట్రీట్ నిర్వహించబడింది మరియు విషపూరిత పాము కాటుకు గురైన శ్యాం తల్లి కోసం తీవ్రంగా ప్రార్థించినప్పుడు, ప్రభువు ఆమెను స్వస్థపరిచాడు. గత నెల అంతా, పిల్లలు ఆసక్తిగా వివిధ కార్యకలాపాలలో పాల్గొన్నారు. ఇంట్లో పనిచేసే వారిని మరియు పిల్లలను కూడా దేవుడు మంచి ఆరోగ్యంతో దీవించాడు.

మన పాఠశాలలో చదువుతున్న ప్రతి బిడ్డ యేసుక్రీస్తు ప్రేమను అనుభవించి అర్థం చేసుకోవాలని. 10వ తరగతిలో 30 మంది విద్యార్థులు మరియు 12వ తరగతిలో 14 మంది విద్యార్థులు తమ బోర్డు పరీక్షలలో మంచి ఫలితాలతో విజయం సాధించాలని. పాఠశాలను నడిపించే మిషనరీలు నిరంతరం దైవిక జ్ఞానంతో మార్గనిర్దేశం చేయబడాలని. పిల్లలకు ఆట స్థలంగా అభివృద్ధి చేయగల భూమిని అందించడం కోసం.

## మాన్సా

### చెల్లదురై జె & కనకనేశం

కబాజీ బాయి ఇంటికి ప్రభుత్వ పథకం ద్వారా విద్యుత్తు కనెక్షన్ లభించింది. హీనా బెన్ వివాహం ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగింది మరియు రాహుల్ బాయి వివాహానికి అవసరమైన ఆర్థిక వనరులను కూడా దేవుడు దయతో అందించాడు. తరుణ్ బాయి విషపూరిత పాము కాటు నుండి రక్షించబడింది. పర్మార్ ప్రజా సమూహం సువార్త అనుకూలంగా స్పందిస్తున్నది.

వర్కారీ ప్రజా సమూహం పేదరికం, అప్పుల భారం మరియు పాప బంధనం నుండి విముక్తి పొంది క్రీస్తులో నిజమైన స్వేచ్ఛను అనుభవించడానికి. పశ్చిమ గుజరాత్‌లో బాల కార్మికుల భయంకరమైన రేటు తగ్గడానికి, ఈ పిల్లలు సరైన విద్యను పొందడానికి మార్గం సుగమం చేయబడడానికి. వర్ష, వెటల్ బెన్, సుమన్ బెన్, భారతి బెన్, పార్వతి బెన్, సప్నా బెన్, సోనాల్ బెన్ మరియు పాల్గుణి బెన్ లకు సంతానం కొరకు. మన క్రైస్తవ యువతకు ప్రభువు దైవభక్తిగల జీవిత భాగస్వాములను అందించాలని. ఇద్దరు స్వచ్ఛంద సేవకులు మరియు స్థానిక సువార్తికులు మిషన్ ఫీల్డ్‌లో నమ్మకంగా సేవ చేయడానికి ఎదగాలని.

# 23 నవంబర్
ఆదివారం

**పుట్టిన రోజు**

కె.ఎస్. జాషువా, జె జాన్ పాల్ హారిస్

## చోరంబ

### పుష్పరాజ్ & జోతి నిర్మల

6 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. విహాన్, పల్సోడ్, కస్వావ్ మరియు జెరిమోరాలలో నిర్వహించిన మహిళల ఆధ్యాత్మిక సమావేశంలో 124 మంది మహిళలు పాల్గొన్నారు. విషపూరిత పాము కాటుకు గురైన రాంపురాకు చెందిన సురేష్ దేవుని కృపతో రక్షింపబడ్డాడు. వారత్‌కు చెందిన కిరణ్ దురాత్మ ప్రభావం నుండి తన తల్లి ప్రార్థన ద్వారా విముక్తి పొందాడు. చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమం నిర్వహించబడగా హాజరైన వారు తమ ప్రోత్సహించబడి తమ నమ్మకంగా పరిచర్య చేయుటకు సిద్ధపడ్డారు.

యువజన సమావేశాలకు హాజరయ్యే యువత తమ పాపాలను ఒప్పుకొని క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. ప్రియాంక, జెసుబెన్, హేముబెన్ మరియు దక్షబెన్ మరియు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న మరో 17 మంది యువకుల కోసం. దురాత్మ ప్రభావం నుండి కవితా బెన్ విముక్తి పొందాలని. క్రీస్తుకు తమ జీవితాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న మాషు మరియు సంజు కోసం. మన యువ విశ్వాసులు సరైన జీవిత భాగస్వాములను కనుగొనడానికి.

# మహారాష్ట్ర

## సుర్గాణ

### మయిల్‌సామి & యేసుమణి

బవేరా మరియు సుర్కానా మిషన్ ఫీల్డ్‌లలో చర్చి పెద్దల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఉపవాసం మరియు ప్రార్థన చేస్తున్న నవీబెన్ దుష్టాత్మ బానిసత్వం నుండి విముక్తి పొందారు. ఇటీవల జరిగిన ప్రార్థన సమావేశంలో రెండు కొత్త కుటుంబాలు చేరాయి. నాలుగు సంవత్సరాలుగా కడుపు నొప్పిని భరించిన సైథర్ బెన్, ఉపవాసం మరియు ప్రార్థన ద్వారా స్వస్థత పొందారు. బోరిపాడ గ్రామంలో ప్రార్థన సమావేశాలు క్రమం తప్పకుండా ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతున్నాయి.

రాబోయే ఆధ్యాత్మిక సమావేశాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా జరగాలని. మన మిషన్ ఫీల్డ్‌లలో స్థానిక సువార్తికులుగా మరియు సాధారణ స్వచ్ఛంద సేవకులుగా సేవ చేయడానికి అంకితభావంతో ఉన్న వ్యక్తులను ప్రభువు లేవనెత్తాలని. మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న గణేష్ స్వస్థత కోసం. వాణి, బార్గావ్ గ్రామాలలో సువార్త ప్రకటనకు ద్వారాలు తెరువబడునట్లు. బాఫ్లున్ గ్రామంలో విశ్వాసులను బెదిరించే వారి మారుమనస్సు కొరకు.

# 24 నవంబర్

సోమవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి బ్యూలా సెల్వి హెన్రీ, శ్రీమతి కిరణ్ భంగ్రా లౌలిన్

## జవహర్

### విజయ్ బాబు & దేవ కిరుబాయి

6 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు 12 గ్రామాలలో ఉపవాస ప్రార్థన సమావేశాలు నిర్వహించబడ్డాయి. జైతెన్ బాయ్ అనారోగ్యం మరియు దుష్టాత్మ బానిసత్వం నుండి విముక్తి పొందాడు. రెండు సంవత్సరాలుగా నడవలేని స్థితిలో ఉన్న గిరిజీ బెన్ ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది. విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన ఇద్దరు వ్యక్తులు పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి వచ్చారు.

విక్రమ్ గాట్ మరియు పశ్చిమ తాలూకాలో సువార్త ప్రకటన కోసం ద్వారాలు తెరువబడునట్లు. దురాత్మ ప్రభావం నుండి అంజనా బెన్ విముక్తి పొందాలని. మీనా బెన్ సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ప్రసవం కొరకు. మూత్రపిండ వ్యాధి నుండి ప్రమీలా బెన్ స్వస్థత పొందాలని. ప్రస్తుతం ఎలుకల బెడద ముప్పులో ఉన్న విశ్వాసుల పొలాలపై ప్రభువు రక్షణ కోసం. యువత ఆరాధన సేవలకు ఆసక్తిగా రావాలని మరియు బైబిలు అధ్యయన సమూహాలలో చురుకుగా పాల్గొనాలని. సక్తేరి, ముదోపాడ, వాడుపాడ, నవపాడ, బోప్తారి, కిరిమిరా, కాసోంట్ మరియు కతువిహిర సంఘాల ద్వారా ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కోసం, అక్కడ చాలా మంది సభ్యులు తమ విశ్వాసంలో వెనక్కి తగ్గారు.

## మందన్ / పన్వేమల్

### గొడిసెల ప్రవీణ్ & ఇదిగినాల మౌనిక

జీసస్ ఫిల్మ్ రెండు గ్రామాలలో ప్రదర్శించబడింది, ఇది అనేక హృదయాలను తాకింది. పన్నెండేళ్ల కృనా అకస్మాత్తుగా తన చేతులు మరియు కాళ్ళను కదిలించే సామర్థ్యాన్ని కోల్పోగా మంత్రగాళ్ళు ఆమెను నయం చేయలేనప్పుడు, విశ్వాసులు మరియు స్థానిక సువార్తికులు ప్రార్థించగా ప్రభువు ఆమెను స్వస్థపరిచాడు. విషపూరిత పాముల నుండి మన విశ్వాసులపై దేవుని రక్షణ కొనసాగుతోంది. వాలిబా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాడు. కుటుంబ సమస్యలు మరియు మద్యపాన వ్యసనంతో పోరాడిన హేమరాజ్, ప్రభువు కృప ద్వారా విముక్తి పొందాడు.

మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోయిన గులాబ్ పటేల్ అద్భుత స్వస్థత కోసం. పక్షవాతంతో బాధపడుతున్న కొత్త వ్యక్తి సుదాసి పూజారి, మా ఆరాధన సేవలలో చురుకుగా పాల్గొంటూ, పూర్తిగా కోలుకోవాలని. గర్భాశయ శస్త్రచికిత్స తర్వాత సోనాబాయి పూర్తి ఆరోగ్యాన్ని తిరిగి పొందాలని. వివాహమైన 8 సంవత్సరాల తర్వాత కూడా పిల్లలు లేకుండా ఉన్న సురేష్ మరియు దివాన్ కుటుంబాల కొరకు. పింకీ బాయి దీర్ఘకాలిక దగ్గు నుండి పూర్తిగా స్వస్థత పొందునట్లు, అదే అనారోగ్యం నుండి తన మూడేళ్ల బిడ్డకుకూడా స్వస్థత కొరకు.

# 25 నవంబర్
మంగళవారం

### పుట్టిన రోజు
శ్రీమతి మిరిలా సోంప్రమరి, దెబ్రతో బిస్వాస్,
వసావ అరుణాబెన్ దమనియాభాయ్

## పెయింట్ ప్రాంతం
### విను ఎమ్ & సుబిలా ఎల్
కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు స్థానిక సువార్తికులకు శిక్షణ జరిగినందుకు. ప్రమాదవశాత్తు కరెంట్ వైర్‌పై కాలు వేసినప్పుడు నిరు బెన్ అద్భుతంగా రక్షించబడింది. తొమ్మిది నెలలుగా స్త్రీ జననేంద్రియ సమస్యతో బాధపడుతున్న ప్రమీలా బెన్ స్వస్థత పొందింది. పరిచర్య నుండి ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు పులిని ఎదుర్కొన్న మన స్థానిక సువార్తికుడు శంకర్‌కు ప్రభువు అద్భుతమైన రక్షణను అందించాడు.

మూడు ప్రదేశాలలో నిర్వహించబడే శిబిరాలకు హాజరయ్యే యువతలో శక్తివంతమైన ఆధ్యాత్మిక పునరుజ్జీవనం జరగాలని. 600 కంటే ఎక్కువ మంది విశ్వాసులు ఆసక్తిగా చేరిన వయోజన అక్షరాస్యత కార్యక్రమంలో తరగతులను నడిపించడానికి ప్రభువు తగినంత సంఖ్యలో అంకితభావంతో కూడిన స్వచ్ఛంద కార్యకర్తలను లేపునట్లు. ప్రస్తుతం క్రైస్తవ వ్యతిరేక శక్తుల బెదిరింపులకు గురైన వల్వేరి గ్రామంలోని మూడు విశ్వాస కుటుంబాల రక్షణ కోసం. కపూర్నియా మరియు తంగపడ గ్రామాలలో స్మశానవాటికగా ఉపయోగించడానికి తగిన భూమిని సేకరించడం కోసం. ఈ ప్రాంతంలో పనిచేస్తున్న అన్ని చర్చిలు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందేందుకు.

## ఖండ్వారా / నవపూర్
### తిమ్మన్న & మమత
వాంచల గ్రామానికి చెందిన రాంలాల్ ప్రార్థన ద్వారా దురాత్మ ప్రభావం మరియు అనారోగ్యం నుండి విముక్తి పొందాడు. న్యుమోనియా మరియు తక్కువ తెల్ల రక్త కణాల సంఖ్యతో బాధపడుతున్న వందనకు స్వస్థత లభించింది. నలుగురు కొత్త వ్యక్తులు ఆరాధన బృందానికి హాజరు కావడం ప్రారంభించినందుకు స్తుతిస్తూ, వారి మారుమనస్సు కొరకు ప్రార్థించండి.

గత నాలుగు నెలలుగా తలతిరుగుడు, జ్వరం మరియు మూత్రం ఆపుకొనలేని వ్యాధితో బాధపడుతున్న శంకర్ స్వస్థత కోసం. కుష్టు వ్యాధి సోకిన మేలాబాయి కోసం. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న రూపేష్, తులసి జగదీష్ కోసం. మూత్రపిండాల సంబంధిత వ్యాధులతో పోరాడుతున్న ప్రతాప్, హేమ కోసం. మానసికరుగ్మతతో నిరాశను అనుభవిస్తున్న సుబాష్ కోసం. రాబోయే యువజన శిబిరం కోసం, చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమం మరియు విశ్వాసుల సమావేశం హాజరైన వారందరి జీవితాల్లో లోతైన ఆధ్యాత్మిక ప్రభావాన్ని తీసుకురావడానికి.

## 26 నవంబర్

ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

*పుట్టిన రోజు*

మనీష్ డానియేల్

## చాలిస్‌గావ్

### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

రెండు సంవత్సరాలుగా తలలో కణితితో బాధపడుతున్న 9 ఏళ్ల బాలిక ఆరాధన నిరంతర ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. 45 రోజులుగా తప్పిపోయి జాడ తెలియకుండానే ఉన్న శ్యామ్ రావు సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చాడు, ఇది అతని తరపున జరిగిన ప్రార్థనలకు శక్తివంతమైన సాక్ష్యం. దేవుని కృపతో మిన్సికావన్, పాన్‌ఫ్రూట్, ముల్ఢోంగ్రి, మాగున్‌బార్, నాగేగన్ మరియు సత్నేగర్ అనే ఆరు గ్రామాలలోని సువార్త ప్రకటించబడింది.

మూత్రపిండాల వైఫల్యం కారణంగా తీవ్రంగా వాపుకు గురైన శివరాం స్వస్థత కొరకు. పక్షవాతంతో పోరాడుతున్న హరీష్ పకాడోవ్ కొరకు మరియు క్షయవ్యాధితో బాధపడుతున్న సోను బావ్ స్వస్థత కోసం. యేసు యొక్క స్వస్థతా స్పర్శను రుచి చూసిన వారు మరియు సువార్త సందేశాన్ని విన్న వారందరూ సజీవ విశ్వాసానికి వచ్చి ధైర్యంగా క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా స్వీకరించాలి.

## గడ్‌చందూర్ / పంధర్‌కావ్డా

### పాల్ ఆల్బర్ట్ & రాణి జెసిలెట్

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న మూడు నెలల శిశువు కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు, ప్రభువు దయతో స్వస్థతను కలిగించాడు మరియు ఆ బిడ్డ తల్లిదండ్రులు ఇప్పుడు ఆయనపై విశ్వాసముంచారు. చాలా కాలంగా మద్యానికి బానిసైన అనిల్ ప్రార్థన ద్వారా విముక్తి పొందాడు మరియు ఫలితంగా, అతని కుటుంబం మొత్తం క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించింది. నిర్మలాబాయి విషపూరిత పాము కాటు నుండి అద్భుతంగా రక్షించబడింది. దల్లిబర్ గ్రామంలో ఒక కొత్త ఆరాధన సమూహం స్థాపించబడింది. పక్షవాతంతో బాధపడుతున్నప్పటికీ ఆరాధనకు హాజరు కావడం ప్రారంభించిన రేష్మా బాయి స్వస్థతను అనుభవించింది.

కళ్లలో కణజాల పెరుగుదలతో బాధపడుతున్న సునీతా బాయి, హెర్నియాతో బాధపడుతున్న సంగరం, తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న బేబీ బాయి, చేతిలో బాధాకరమైన పుండుతో బాధపడుతున్న సచిన్, మధుమేహంతో పోరాడుతున్న అంకుష్, అధిక రక్తస్రావంతో బాధపడుతున్న లీను కొరకు. సేవంతి బాయి, రవితాబాయి, దుర్గావతి బాయి, మీనాక్షి మరియు కిరణ్ భార్య ఆశ కు సంతానం కొరకు. రాబోయే మహిళా శిబిరం, జీసస్ ఫిల్మ్ ప్రదర్శనలు మరియు చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక పురోగతి మరియు శాశ్వత ఫలాల కోసం.

# 27 నవంబర్
గురువారం

**పుట్టిన రోజు**
శ్రీమతి లింగ్‌టిన్‌కిం హోయ్‌కిప్ లున్‌కిం

# కర్ణాటక

## హలియాల్, ఖానాపూర్

### తంగ్లాల్ జౌ & నెమ్జావా

ఏడు సంవత్సరాల నిరీక్షణ మరియు తీవ్రమైన ప్రార్థన తర్వాత, ప్రభువు దయతో రేనాకు గర్భ దాల్చింది. ఎర్ర మరియు తెల్ల రక్త కణాల సంఖ్య ప్రమాదకరంగా తక్కువగా ఉన్న ఎల్లాప ప్రార్థన ద్వారా స్వస్థత పొందాడు. గుండె జబ్బు మరియు ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిన బసప్ప స్వస్థత పొంది డిశ్చార్జ్ అయ్యాడు. ఇటీవలే ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించిన స్వర్ణ, తన భర్త వ్యతిరేకత మరియు ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ తన విశ్వాసంలో స్థిరంగా నిలబడుతూనే ఉంది.

ఉష, రేణుక మరియు శాంత సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ప్రసవం కోసం. పంచాయతీలో 12 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఎల్లప్ప తన ఉద్యోగం పర్మినెంట్ అగునట్లు. రుత్రేష్ మరియు బెమ్మప్ప మద్యపాన బానిసత్వం నుండి విముక్తి చేయాలనీ. మూలవ్యాధితో బాధపడుతున్న రుద్ర దేవుని చేతితో స్వస్థత పొందాలని. లక్ష్మణ్, ఉతప్ప, నాగేష్ మరియు ఎల్లప్ప పక్షవాతం నుండి కోలుకోవాలని. నందుకోట్ గ్రామంలో చర్చి నిర్మాణానికి తగిన భూమి కొరకు.

## ముండ్‌గోడ్

### కొంక గిరిబాబు &లూర్దు మేరీ

కొన్ని సిద్ది గ్రామాలలో సువార్తను పంచుకున్నందుకు, అక్కడ చాలామంది యువకులు క్రీస్తు సువార్త పట్ల ఆసక్తి చూపారు. ప్రతివారం ఇంటిలో ప్రార్థన కోసం పిలిచే ముగ్గురు కుటుంబ సభ్యులను బట్టి. ఈ నెలలో జరిగిన మహిళా శిక్షణ శిబిరంను బట్టి మరియు హాజరైన 25 మందిని బట్టి. అన్ని ఖర్చులు స్థానిక విశ్వాసులే భరించారు. క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్న నలుగురిని బట్టి. గత సంవత్సరం ఒక శిశువు మరణం తర్వాత చాలా బాధపడ్డ కృప సోదరి కోసం, ఇప్పుడు ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉంది. ఇందిరానగర్ కాలనీలో ఆదివారం సేవలకు హాజరు కావడం ప్రారంభించిన మణి మరియు లక్ష్మి కొత్త కుటుంబాలను బట్టి.

మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న నారాయణ స్వస్థత కోసం. తల్లిదండ్రుల మార్గదర్శకత్వాన్ని తరచుగా వ్యతిరేకిస్తూ సోమరితనంతో ఉండే దినేష్‌లో మార్పు మరియు మారుమనస్సు కోసం. గణేష్ మరియు పరుశురాం మారుమనస్సు మరియు మద్యపాన అలవాటును అధిగమించాలని. చాలా సంవత్సరాలుగా పిల్లల కోసం చూస్తున్న రేష్మ-శివుడి కుటుంబం కోసం. విశ్వాసి తారాబాయి కుమారుడు హనుమంత్ రక్షణ కోసం మరియు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న అంకిత్ స్వస్థత కోసం. మూత్రపిండాల వైఫల్యాన్ని ఎదుర్కొంటున్న నారాయణప్ప కోసం స్వస్థత కోసం.

# 28 నవంబర్
శుక్రవారం

# ఆంధ్రప్రదేశ్

## దామలచెరువు

### జాన్ డేవిడ్ రాజ్ (రిటైర్డ్) & జ్ఞానశేఖరి

ఏడు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. విశ్వాసి సువార్త రత్నమ్మ నిరంతర ప్రార్థనల ద్వారా శస్త్రచికిత్స అవసరం లేకుండానే ఆమె మూత్రపిండాల్లో రాళ్ళు సహజంగా కరిగిపోయాయి. రాత్రిపూట దుష్టాత్మ చేత హింసించబడిన నరేంద్రుడి కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు, ప్రభువు విడుదలను అనుగ్రహించాడు. ఫలితంగా, తొమ్మిది మంది వ్యక్తులు యేసుక్రీస్తుపై విశ్వాసం ఉంచారు. పక్షవాతానికి గురైన రాచెల్ లక్ష్మికి అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి వచ్చింది, కానీ విశ్వాసులు ఆమెను ప్రార్థనా తైలము రాసి ప్రార్థించగా అద్భుతమైన స్వస్థత లభించింది. తప్పిపోయిన మానసిక వికలాంగుడైన సక్కా కొరకు ప్రార్థించగా అతడు సురక్షితంగా తిరిగి వచ్చాడు.

గోవిందమ్మకు నెలవారీ ప్రభుత్వ సహాయం ఎటువంటి సమస్యలు లేకుండా అందాలని. పక్షవాతం బారిన పడిన రమ్య స్వస్థత కోసం. వెంకటముని, రామమూర్తి, చంద్ర మరియు జాన్ నాగజ్ మద్య వ్యసనం నుండి విముక్తి పొందాలని. నందిని గర్భంలో ఉన్న శిశువు సాధారణంగా మరియు ఆరోగ్యంగా పెరగాలని. పదేపదే గర్భస్రావాలు కావడం వల్ల కలిగే బాధను అనుభవిస్తున్న గ్రానా ప్రిసిల్లా మరియు రెబెక్కాకు ప్రభువు బిడ్డలను ప్రసాదించాలని. గర్భాశయంలో కణితితో బాధపడుతున్న దెబోరాకు వైద్యం కొరకు. వివాహమైన ఒక సంవత్సరం తర్వాత విషాదకరమైన రోడ్డు ప్రమాదంలో కొడుకు మరియు భర్తను కోల్పోయిన సుధ మరియు ఆమె కోడలికి దైవిక ఓదార్పు కోసం. మా మిషనరీ కుమార్తె డైసీ శాశ్వత ప్రభుత్వ ఉద్యోగం పొందడంలో దేవుని సహాయం కొరకు.

# తమిళనాడు

## మేచేరి

### ధర్మరాజ్ & మరియసెల్వి

విశ్వాసి వనిత యొక్క పశువులకు ప్రార్థన ద్వారా స్వస్థత లభించినందుకు. దేవుని కృపతో కన్నయ్య మనవరాలు నర్మద సురక్షితంగా ప్రసవం జరిగినందుకు. మన విశ్వాసుల భూములలో విజయవంతంగా విత్తనాలు విత్తడానికి వీలుగా ప్రభువు సమృద్ధిగా వర్షాన్ని కురిపించినందుకు.

సెల్వరాజ్, శేఖర్, తంగరాజ్, రమేష్ మరియు రాజ్ కుమార్ మద్య వ్యసనం నుండి విముక్తి కోసం. ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్న వెన్స్ స్వస్థత పొంది తిరిగి నడవగలుగునట్లు. అమల మానసికరుగ్మత మరియు శారీరక బలహీనత నుండి విముక్తి పొందాలని మరియు ఆమె భర్త క్రీస్తు యేసును రక్షకునిగా అంగీకరించాలని. దురైసామి మరియు పొన్నమ ప్రభువుతో వారి నడకలో మరింతగా ఎదగాలని మరియు వారి కుటుంబాలు తమ జీవితాల్లో క్రీస్తును తెలుసుకుని అంగీకరించాలని.

# 29 నవంబర్

శనివారం

*పుట్టిన రోజు*

ఆర్. మగేష్

## ఏలంపిళ్లై

### సెల్వకుమార్ స్టాన్లీ & జెబ హెలెన్ రోజ్

నిర్వహించిన లేఖన పరీక్షలో చాలామంది పిల్లలు మరియు పెద్దలు పాల్గొన్నారు. రాత్రి ప్రార్థన సమావేశాలు, ఉపవాస ప్రార్థనలు మరియు బైబిలు అధ్యయన సమూహాలలో చురుకుగా పాల్గొనడం ద్వారా విశ్వాసులు వారి విశ్వాసంలో ఎదుగుతున్నారు. కడుపు మరియు భుజం నొప్పితో బాధపడుతున్న బీహార్ నుండి వలస వచ్చిన కార్మికుడు రంజిత్ పొందిన స్వస్థతను బట్టి. శస్త్రచికిత్స అవసరం లేకుండానే రాణి సోదరుడు అంజియా స్వస్థత పొందాడు.

కాకపాళయం, వెంబడితాళం, నడువనేరి మరియు వేలకుండంపాళయం గ్రామాలలో అడ్డంకులు తొలగించబడాలని, తద్వారా సువార్తను విశ్వసించిన వారు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా బహిరంగంగా అంగీకరించుటకు. శ్రీనివాసన్ మరియు విష్ణువు తగిన ఉద్యోగాలు పొందుకునేటట్లు. కంటిలో బాధాకరమైన పుండుతో బాధపడుతున్న ఎడ్వర్డ్ స్వస్థత కోసం. అలగమ్మ, మరియమ్మ, నీల, పెరుమాళ్, మాగేశ్వరి, విఘ్నేష్, జ్యోతి మరియు వీరరాఘవన్ తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి ఏలంపిళ్లైలోని చర్చి చుట్టూ నివసించే వారిని ఆధ్యాత్మిక చీకటి నుండి బయటకు తీసుకురావడానికి మరియు నిజమైన వెలుగైన యేసుక్రీస్తు యొక్క రక్షణ జ్ఞానంలోకి తీసుకురావడానికి.

## క్రీస్తు కోసం బాధలు అనుభవించడానికి అర్హులము

జూన్ 20న, విశ్వాసులైన మంజు, కిరణ్, మైథ, సచిన్ మరియు జగరం బాబా మధ్యప్రదేశ్‌లోని ఉదయనగర్ మిషన్ ఫీల్డ్‌లోని పట్కున్ గ్రామంలో విబిఎస్‌ను ఆనందంగా నిర్వహిస్తున్నప్పుడు, సువార్తను వ్యతిరేకించే కొంతమంది వ్యక్తులు అకస్మాత్తుగా ఆ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ఆ గుంపు వారిపై తప్పుడు ఆరోపణలు చేసి, వారిని వివిధ జైళ్లలో బంధించారు. తోటి విశ్వాసులు మరియు మిషనరీలు హృదయపూర్వకంగా ప్రార్థిస్తుండగా, ప్రభువు వారి ప్రార్థనలకు జవాబుగా 89 రోజుల తర్వాత వారు అద్భుతంగా విడుదల చేయబడ్డారు.

వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో దేవుని కృపకు సాక్షులుగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని కోల్పోయి, ఎం.ఎ. పరీక్షలకు దూరమైన మంజు, తన భవిష్యత్తు కోసం దేవుణ్ణి నమ్ముతూ విశ్వాసంలో బలంగా ఉంది. జైలులో మూడు నెలల పాటు గర్భవతిగా ఉన్న కిరణ్‌ను ప్రభువు అద్భుతంగా రక్షించాడు. 11వ తరగతి చదువుతున్న యువ విద్యార్థులు మైథ మరియు సచిన్ ఇద్దరూ తమ చదువులను తిరిగి ప్రారంభించారు మరియు మైథ తన జీవితాన్ని పూర్తి సమయం దేవుని సేవ చేయడానికి అంకితం చేసింది. జగరం బాబా విడుదలయ్యాక, తన కుటుంబ సభ్యులను మరియు స్నేహితులను సమావేశపరిచి, జైలులో తనతో దేవుని సాన్నిధ్యాన్ని సాక్ష్యమిచ్చాడు – క్రీస్తు కోసం బాధపడటం ఒక గొప్ప గౌరవంగా భావించాడు.

వారు దెబ్బలు మరియు అవమానాలను భరించినప్పటికీ, ఆయన నామాన్ని ధరించడానికి అర్హులుగా గుర్తించబడినందుకు వారు సంతోషించారు. వారి దృఢమైన విశ్వాసం, ప్రభువు తన కోసం నిలబడేవారికి ఎల్లప్పుడూ దగ్గరగా ఉన్నాడని తెలుసుకుని, హింసను ఎదుర్కొంటున్న విశ్వాసులందరి కోసం నిరంతరం ప్రార్థించాలని మనకు గుర్తు చేస్తుంది. దేవునికి మాత్రమే మహిమ కలుగుగాక!

# 30 నవంబర్

ఆదివారం

**పుట్టిన రోజు**

సుగంధి పుష్పం జెన్నిస్

# అనువాదం

## వర్లి అనువాదం

### అబ్రహం జి & హేమలత

1 తిమోతి నుండి యూదా వరకు ఉన్న పన్నెండు బైబిల్ పుస్తకాల అనువాదం మరియు ప్రూఫ్ రీడింగ్ ప్రభువు సహాయంతో పూర్తయ్యాయి. వర్లి ప్రజలు ప్రతిరోజూ ఒక అధ్యాయాన్ని చదివి, వాట్సాప్ గ్రూప్ ద్వారా పద్యాలను కంఠస్థం చేసుకోవడం ద్వారా వారి స్వంత భాషలో లేఖనాలతో నిమగ్నమయ్యేలా దేవుడు వారిని అనుమతిస్తున్నాడు. దేవుని కృపతో చాలామంది ఈ చొరవ ద్వారా ఆధ్యాత్మికంగా బలపడ్డారు.

డోగ్రీ మరియు నిహారీ మాండలికాలలోకి అనువదించబడిన ప్రకటన గ్రంథం ఆలస్యం లేకుండా ప్రూఫ్ రీడింగ్ చేయబడాలని. వర్లి భాషలో కీర్తనలు మరియు సామెతలతో పాటు కొత్త నిబంధన విజయవంతంగా ముద్రించబడాలని. వర్లి విశ్వాసులకు ఫలవంతమైన పంటను ప్రభువు ఆశీర్వదించాలని. ఆడియో బైబిల్ వాడకం ద్వారా, విశ్వాసులు దేవుని వాక్యంపై ప్రేమ మరి యు అవగాహనలో ఎదుగునట్లు. అనువాద పనిలో సహాయపడే స్థానిక వ్యక్తుల నిరంతర లభ్యత మరి యు సహకారం కోసం.



## శుభాకాంక్షలు

2025 సెప్టెంబర్ 14 వ తారీఖున సిఎస్ఐ, ముంబై డయోసిస్ మొట్టమొదటి తమిళ ఆర్చిబిషప్‌గా నియమితులైన ఘన రెవ.ప్రభు దురైసామి జెబమణి–బిడి, డి.మిన్. గారికి, స్నేహితుల సావార్తిక ప్రార్థనా దళం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. వీరు గత 11 సంవత్సరాలుగా అకుంఠిత దీక్ష, నిబద్ధతలతో ప్రభువు పరిచర్యలో భాగస్వాములు అవుతూ వచ్చారు, అందుకై దేవుని స్తుతిస్తున్నాం. పూణే బైబిల్ కళాశాలలో వేదాంత విద్యను అభ్యసించిన ఘన రెవ ఆర్చి బిషప్ జెబమణి గారు, తాను అందుకోబోతున్న ఈ గురుతర బాధ్యతలకు దేవునిచే సిద్ధపరచబడి అభిషేకించబడ్డారు. ఆయన కొనసాగిస్తున్న ఈ ఆత్మీయ ప్రయాణంలో ఆయన నిర్వహించిన వివిధ దైవిక కాపరత్వ మజిలీలు మైల ురాళ్ళుగా నిలచిపోబోతున్నాయి. దేవుడు ఆయనకు తన అపారమైన కృప, జ్ఞాన శక్తులను నిరంతరం అనుగ్రహించి నడిపించునట్లు దేవుని ప్రార్థిస్తున్నాం. ఈ నూతన బాధ్యతలలో ఆయనకు అవసరమైన సహాయ సహకారాలను వారి శ్రీమతి – ఇద్దరు కుమార్తెలు అందించగలుగుటకై, దేవుడు వీరికి సైతం తన కృపను విస్తరింపజేయును గాక!

– రెవ రాబిన్సన్ హాస్డక్
జోనల్ కార్యదర్శి,
ఉత్తర–ఈశాన్య మొబిలైజేషన్ పరిచర్య







**Published by:** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org **Printed by:** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***